AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 176 | బుధవారం 21, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



## తెలంగాణకు అమిత్ షా..

బీజేపీచేపట్టిన విజయ సంకల్ప సభలో పాల్గొనేందుకు రాష్ట్రానికి త్వరలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాను న్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు మంగళవారం ప్రకటించారు. ఫిబ్రవరి 24న ఆయన రానున్నట్లు తెలుస్తోంది. బీజేపీ ఆయన రాకకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.

## 3 రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం..

తెలంగాణలో 3 రాజ్యసభ స్థానాల్లో అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యాయి. ఇందుకు సంబంధించి ఎన్నికల కమీషన్ అధి . కారులు వివరాలు వెల్లడించారు. ఈ స్థానాల్లో కాంగ్రెస్‌కు 2, బీఆర్ఎస్ పార్టీకి ఒక స్థానం దక్కింది. రిటర్నింగ్ ఆఫీసర్ ఉపేందర్ రెడ్డి నుంచి ధ్రువీకరణ పత్రాలు అందుకున్నారు.



# ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ..


- వరుస షెడ్యూళ్లతో సమావేశాలు
- తెలంగాణకు నిధులు పెంచాలని కోరిన సిఎం
- సిఎం వెంట భట్టి, శ్రీధర్‌బాబు
- నితిన్ గడ్కరీతో రేవంత్, కోమటిరెడ్డి భేటీ

దేశ రాజధాని ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులు అభివృద్ధి, రాష్ట్రీయ రహదారులను జాతీయ రహదారులుగా గుర్తింపు సహా పలు కీలక అంశాలపై చర్చించారు.



వార్త 2లో

జమ్ము కశ్మీర్‌లో ఈరోజు 32 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కుటుంబ రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్ అనేక దశాబ్దాలుగా రాజవం శ రాజకీయాల బాధితురాలిగా ఉందన్నారు.



# ఆ గోడను తొలగించాం...

- ఆర్టికల్ 370ని గోడతో పోల్చిన ప్రధాని
- ఇప్పుడు సమతుల్య అభివృద్ధిలో జమ్మూ
- వంశపారంపర్య రాజకీయాల నుంచి విముక్తి
- వారి వల్ల యువత నష్టపోతున్నారని వెల్లడి
- ప్రధాని మోదీ

వార్త 2లో



## సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడింది : అరవింద్ కేజ్రీవాల్

వార్త 2లో




# మూడోసారి కూడా మోదీ ప్రధాని కావాలి


- అవినీతి రహిత పాలనే మోదీ ధ్యేయం
- గతంలో కెసిఆర్ కుటుంబం దోచుకుంది..
- ఇప్పుడు కాంగ్రెస్ తెలంగాణ దోచుకోవాలని చూస్తుంది..
- కాంగ్రెస్ హయాంలో టెర్రరిజం
- కాంగ్రెస్, బిఆర్ఎస్ దొంగ పార్టీలు
- బిజెపి చీఫ్ కిషన్‌రెడ్డి

వార్త 2లో

తెలంగాణ ఉద్యమానికి శక్తినిచ్చిన నియోజకవర్గం షాద్‌నగర్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నా రు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎ స్ పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు.



వార్త 2లో






## ప్రతి హాస్టల్‌లో సైకాలజిస్టులను నియమించాలి.. ఎమ్మెల్సీ కవిత

వార్త 2లో



## పదవులు శాశ్వతం కాదు.. చేసిన సేవే చిరస్థాయిగా నిలుస్తుంది : మంత్రి తుమ్మల

వార్త 2లో

# ఉద్యమకారుల గుండెలపై తుపాకి ఎక్కుపెట్టిన వ్యక్తి సీఎం రేవంత్

- తెలంగాణ ఉద్యమానికి శక్తి షాద్‌నగర్
- బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణకు రక్ష
- రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి
- మాజీ మంత్రి హరీష్‌రావు

# మూడోసారి కూడా మోదీ ప్రధాని కావాలి

అవినీతి రహిత పాలనే మోదీ ధ్యేయం

గతంలో కెసిఆర్ కుటుంబం దోచుకుంది..

ఇప్పుడు కాంగ్రెస్ తెలంగాణ దోచుకోవాలని చూస్తుంది..

కాంగ్రెస్ హయాంలో టెర్రరిజం

కాంగ్రెస్, బిఆర్ఎస్ దొంగ పార్టీలు

బిజెపి చీఫ్ కిషన్‌రెడ్డి



మహబూబ్‌నగర్,

ప్రజలు మూడోసారి మోదీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలో నిర్వహించిన విజయసంకల్ప యాత్రలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ అవినీతి రహితపాలన అందిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ పదేళ్లలో 4 కోట్ల ఇళ్లు కట్టించటం జరిగిందన్నారు. దురదుష్టవశాత్తు తెలంగాణలో బీఆర్ఎస్ వైఖరి వల్ల ఇళ్ల నిర్మాణం ఆశించిన స్థాయి లో జరగలేదని అన్నారు. నిరుపేదలు వైద్య కోసం ఇబ్బందులు పడకుండా కేంద్రం చర్యలు చేపడుతుందన్నారు. పేదల కోసం మోడీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. "గతంలో తెలంగాణలో కేసీఆర్ కుటుంబం ఖానా.. పీయా.. చెలేగయా.. ఇప్పుడు తెలంగాణ సంపదను దోచుకుని లోక్‌సభ ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ చూస్తోంది" అంటూ ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో టెర్రరిస్టులు, ఉగ్రవాదులు పెట్రేగిపోయార న్నారు. నేడు ఉగ్రవాదాన్ని మోడీ ఉక్కుపాదంలో అణచివేయటంతో దేశం ప్రశాంతంగా ఉందన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలు దేశానికి సంబంధించిన ఎన్నికలనే విషయాన్ని జనాలు గమనించాలన్నారు. పిల్లల, దేశ ప్రజల ఉజ్వల భవిష్యత్ కోసం మోడీ మూడోసారి ప్రధాని కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కరెంటు బిల్లులు కట్టవద్దని రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు దొంగపార్టీలే, కుటుంబ పార్టీలే అంటూ కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడింది : అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :

క్లిష్ట సమయాల్లో సుప్రీంకోర్ట ప్రజాస్వామ్యాన్ని కాపాడిందని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. చండీగఢ్ మేయర్ ఎన్నికలకు సంబంధించిన కేసులో సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మేయర్ ఎన్నిక వివాదానికి సంబంధించిన కేసులో కోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని చండీగఢ్ మేయర్ ఎన్నిక చెల్లదని, రిటర్నింగ్ అధికారి చట్టవిరుద్ధంగా ప్రవర్తించారని పేర్కొంది. ఆప్ కౌన్సెలర్ కుల్దీప్‌కుమార్‌ను మేయర్‌గా ప్రకటించింది. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. రిటర్నింగ్ అధికారి ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేశారన్న సర్వోన్న న్యాయస్థానం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత తమపై ఉందని తెలిపింది. ఇటీవల చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఆర్వో తీరు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఎనిమిది ఓట్లు చెల్లవంటూ బీజేపీ కౌన్సెలర్‌ను మేయర్‌గా ఆర్వో అనిల్ మసీహ్ ప్రకటించారు. ఆర్వో నిర్ణయంపై ఆప్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఓట్ల లెక్కింపునకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని సుప్రీంకోర్టు పరిశీలి.. తీర్పును వెలువరించింది. అయితే, తీర్పుపై ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్ సంతోషం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందంటూ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు.

## ఉద్యమకారుల గుండెలపై తుపాకి ఎక్కుపెట్టిన వ్యక్తి సీఎం రేవంత్

తెలంగాణ ఉద్యమానికి శక్తి షాద్‌నగర్

బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణకు రక్ష

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి

మాజీ మంత్రి హరీష్‌రావు



హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ఉద్యమానికి శక్తినిచ్చిన నియోజకవర్గం షాద్‌నగర్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నా రు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎ స్ పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలిదశ తెలంగాణ పోరాటంలో షాద్‌నగర్ ప్రజలు ఉద్యమ స్ఫూర్తిని చాటారని ప్రశంసించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏ పిలుపునిచ్చినా ఉద్యమంలో ముందునిలిచి పోరాడారని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. కానీ, నేడు తెలంగాణ ఉద్యమ కారులపై తుపాకి ఎక్కుపెట్టిన వ్యక్తి సీఎంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల తరఫున కొట్లాడుదామన్నారు. బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణకు రక్ష అని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు.

# ఆ గోడను తొలగించాం...



ఆర్టికల్ 370ని గోడతో పోల్చిన ప్రధాని

ఇప్పుడు సమతుల్య అభివృద్ధిలో జమ్మూ

వంశపారంపర్య రాజకీయాల నుంచి విముక్తి

వారి వల్ల యువత నష్టపోతున్నారని వెల్లడి

ప్రధాని మోదీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

జమ్మూ కశ్మీర్‌లో ఈరోజు 32 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కుటుంబ రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్ అనేక దశాబ్దాలుగా రాజవం శ రాజకీయాల బాధితురాలిగా ఉందన్నారు. వంశపారంపర్య రాజకీయాలు చేస్తున్న వారు తమ ప్రయోజనాల కోసం మాత్రమే చూసుకున్నారు తప్ప మీ ప్రయోజనాలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. వంశపారంపర్య రాజకీయాల వల్ల ఎక్కువగా నష్టపోయింది యువతేనని వెల్లడించారు. తమ కుటుంబం గురించి మాత్రమే ఆలోచించే వ్యక్తులు మీ కుటుంబం గురించి చింతించరని చెప్పారు. ఆర్టికల్ 370ని ప్రధాని మోదీ గోడతో పోల్చారు. ఆ గోడను బీజేపీ ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. ఇప్పుడు జమ్మూ కాశ్మీర్ సమతుల్య అభివృద్ధి దిశగా కొనసాగుతోందన్నారు. ఈరోజు వందలాది మంది యువతకు ప్రభుత్వ నియామక పత్రాలు అందజేశామని మోదీ గుర్తు చేశారు. ఈ క్రమంలోనే జమ్మూకశ్మీర్ ఈ వంశపారంపర్య రాజకీయాల నుంచి విముక్తి లభిస్తుందన్న సంతృప్తి ఉందన్నారు.

# ఢిల్లీలో సిఎం రేవంత్ బిజీ బిజీ..

వరుస షెడ్యూళ్లతో సమావేశాలు

తెలంగాణకు నిధులు పెంచాలని కోరిన సిఎం

సిఎం వెంట మల్లు, కోమటిరెడ్డి

నితిన్ గడ్కరీతో రేవంత్, కోమటిరెడ్డి భేటీ

న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :



దేశ రాజధాని ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులు అభివృద్ధి, రాష్ట్రీయ రహదారులను జాతీయ రహదారులుగా గుర్తింపు సహా పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలోని 15 రాష్ట్రీయ రహదారుల ను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ – శ్రీశైలం ఫోర్ లైన్ ఎలివేటెడ్ కారిడార్, హైదరాబాద్ – కల్వకుర్తి రహదారిని నాలుగు వరుసలు గా అభివృద్ధి చేయడం, రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం అభివృ ద్ధి, హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుస లుగా విస్తరించడంపై గడ్కరీతో రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి చర్చించారు. సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుండి తెలంగాణకు నిధుల కేటాయింపు పెంచాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండలో ట్రాన్స్‌పోర్ట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేయాలని, నల్గొండ పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలని నితిన్ గడ్కరీకి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.


# ఎంపీ వద్దిరాజు తెలంగాణ అమరవీరులకు నివాళులు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



రాజ్యసభకు తనను తిరిగి పంపడం పట్ల వద్దిరాజు రవిచంద్ర సంతోషం వ్యక్తం చేస్తూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. తన పట్ల మహానేత కేసీఆర్ చూపిన ప్రేమ,ఆదరణ, విశ్వాసాన్ని ఏ మాత్రం వమ్ము చేయకుండా బీఆర్ఎస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత ఎంపీ వద్దిరాజు అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తంలతో కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన నాయకులందరం కూడా మరింత ఐకమత్యంతో ముందుకు సాగుతూ బీఆర్ఎస్ కు పునర్వైభవం తీసుకువస్తామని ఎంపీ రవిచంద్ర ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.



# కనీస మద్దతు ధరపై స్వామినాథన్‌ను అవమానించేలా కేంద్రం తీరు : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :

రైతుల నిరసనలపై కేంద్ర ప్రభుత్వ తీరును కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మంగళవారం ఎండగట్టారు. ఎంఎస్‌పీ (కనీస మద్దతు ధర)పై గందరగోళాన్ని వ్యాప్తి చేస్తున్న వారు హరిత విప్లవ పితామహుడు, భారత్ రత్న డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్‌ను అవమానిస్తున్నారని అన్నారు. ఐదేండ్ల పాటు ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కనీస మద్దతు ధరకు పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, పత్తిని సేకరిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రతిపాదన రైతుల ప్రయోజనాలను కాపాడేలా లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా రైతులు బుధవారం తిరిగి ఛలో ఢిల్లీ ప్రదర్శనను పునరుద్ధరించనున్నారు. కేంద్రం, రైతుల మధ్య చర్చల నేపథ్యంలో ఈ ప్రదర్శనను సోమవారం తాత్కాలికంగా నిలిపివేశారు. ఎంఎస్‌పీ హామీ ద్వారా వ్యవసాయంలో పెట్టుబడులు పెరుగుతాయని, గ్రామీణ భారతంలో డిమాండ్ పెరుగుతుందని, రైతులు సైతం విభిన్న పంటలను సాగు చేసేలా అన్నదాతల్లో భరోసా కలుగుతుందని రాహుల్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రూ. 14 లక్షల కోట్ల బ్యాంకు రుణాల మాఫీ, రూ. 1.8 లక్షల కోట్ల కార్పొరేట్ ట్యాక్స్ మినహాయింపు ఇచ్చిన దేశంలో రైతుల కోసం చిన్నపాటి ఖర్చుకు కూడా ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందని ప్రశ్నించారు. ఇక తమ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే రైతుల పంటలకు ఎంఎస్‌పీ దక్కేలా కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తుందని రాహుల్ ఇప్పటికే హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

## ప్రతి హాస్టల్‌లో సైకాలజిస్టులను నియమించాలి.. ఎమ్మెల్సీ కవిత

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలో విద్యార్థినుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని తక్షణమే సమీక్ష నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఇమాంపేట గురుకుల పాఠశాల విద్యార్థిని అస్మిత కుటుం బాన్ని మంగళవారం వారి స్వగ్రామమైన మోతె మండలం బురక చర్లలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకు విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖకు మంత్రే లేరని విమర్శించారు. హాస్టల్స్ నిర్వహణలో పర్యవేక్షణ లోపం కనిపిస్తుందన్నారు. ప్రతి హాస్టల్‌లో ఫ్రెండ్లీ నేచర్ కల్పించాలని కవిత సూచించారు. ప్రతి హాస్టల్‌లో సైకాలజిస్టులను ఏర్పాటు చేసి విద్యార్థులల్లో మనోధైర్యాన్ని కల్పిం చాలని పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిడి నైనా తట్టుకునేలా విద్యార్థులను తయారు చేయాలని చెప్పారు. అస్మిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పరీక్షల సమయంలో విద్యార్థులపై ఒత్తిడి పెట్టవద్దని కోరారు. ఆత్మహత్యలపై ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ వెంటనే సమీక్ష నిర్వహించి ఆత్మహత్యల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. కవిత వెంట ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పదవులు శాశ్వతం కాదు.. చేసిన సేవే చిరస్థాయిగా నిలుస్తుంది : మంత్రి తుమ్మల

హైదరాబాద్,

ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. ప్రజల కష్ట, నష్టాల్లో పాలు పంచుకున్నప్పుడే వారు మన వెంట ఉంటారని పేర్కొన్నారు. భేషజాలకు పోకుండా ప్రతి నాయకుడు ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. పదవులు శాశ్వతం కాదు, మనం చేసిన సేవే ప్రజల్లో చిరకాలం నిలిచిపోతుందన్నారు.

## సమాచార హక్కు వికాస సమితి అడవిదేవులపల్లి మండల సెక్రటరీ గా కోట్రా గోవర్ధన్

అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-



సమాచార హక్కు వికాస సమితి అడవిదేవులపల్లి మండల సెక్రటరీ గా అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన కోట్రా గోవర్ధన్ ను ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యగ్రమాద కృష్ణ రెడ్డి మంగళవారం నియమించారు అనంతరం గోవర్ధన్ మాట్లాడుతూ ప్రజలకు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పిస్తాను అన్నారు అలాగే మండల సెక్రటరీ గా నియమించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యగ్రమాద కృష్ణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ స్థాయి కరాటేలో కస్తూర్బా బాలికల ప్రతిభ....

### బంగారు, రజత పతకాలు కైవసం చేసుకున్న కస్తూర్బా బాలికలు....

### హైదరాబాద్ లో బచ్చన్నపేట కస్తూర్బా విద్యార్థులకు పతకాలు అందిస్తున్న రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు లక్ష్మి...





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో బచ్చన్నపేట కస్తూర్బా బాలికలు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. నిరంతర శ్రమ, సాధన, పట్టుద లతో విజేతలుగా నిలిచి బంగారు, రజత పతకాలను సాధించి ప్రశంసలందుకు న్నారు. రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమి ఆధ్వర్యంలో హైద్రాబాద్ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో బాల బాలికలకు ఆదివారం జాతీయ స్థాయిలో ఓపెన్ కరాటే, కుంప, తైక్వాండో ఛాంపియన్ షిప్ -2024 పోటీలను నిర్వహిం చారు. ఈ పోటీల్లో పాల్గొన్న బచ్చన్నపేట కస్తూర్బా బాలికల విద్యాలయం విద్యార్థి నులు కరాటే విభాగంలో బచ్చన్నపేట కస్తూర్బా పాఠశాలకు చెందిన కె.వర్షిని(9వ తరగతి), జి.సందీప్తి(9వ తరగతి), జశ్వంతి(6వ తరగతి)లతో పాటు మరో ఏడుగురు విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఒ.సంజన,జి నవ్యశ్రీ,కె.జనావి (8వ తరగతి విద్యార్థులు)మొత్తం 8సిల్వర్ పతకాలును సాధించాడు.అలాగే బార్గావి,అనుశ్రీ,సాత్వికలతో పాటు మరో ఐదుగురు బ్రాన్స్ పథకాలు సారించారు విజేతలకు రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమి వ్యవస్థాపకురాలు లక్ష్మీ రవి బంగారు, రజత పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకాడమి జిల్లా అధ్యక్షుడు దోంతుల ప్రణయ్,కస్తూర్బా ప్రిన్సిపాల్ గీత, కస్తూర్బా పీఈటీ శైలజా విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్ డి 06 కాలువలను పరిశీలించిన మాజీ ఎంపీపీ జప శ్రీకాంత్ రెడ్డి.....



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలంలో కి రైతు మెయిన్ కెనాల్ కాలువ ద్వారా మండలంలో ఉన్నటువంటి గ్రామాలలో చిన్న చిన్న కుంటలు ,చెరువుల లోకి నీళ్లు విడుస్తున్న విషయం తెలిసిందే ఈ సంవత్సరం కూడా మూడు రోజుల కింద నుండి మన మండలానికి మెయిన్ కెనాల్ ద్వారా నీళ్లను వదిలారు నీళ్లు మన మండలంలోని చెరువులకు వస్తున్నాయా లేదా కాలువలలో చెత్త చెదరం ఉందా ప్రతి కాలువ వెంబడి తిరుగుతూ కాలువలలో నీరును సక్రమంగా వచ్చేటట్టు చూడలి మా మండల రైతులు నీళ్లు లేక పంట ఎండిపోయే పరిస్థితి రాకూడదని ఏ ఈ రాజు కు విన్నవించారు. ఈ రోజు వెంకటాపూర్ గ్రామంలోని ఎల్ డి 06 కాలువను సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలంలో మన గ్రామాల్లోని చెరువులలో నీళ్లు చూసే భాగ్యం ముమ్మాటికీ బిఆర్ఎస్ ప్రభుత్వ, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ద్వారానే అయిందన్నారు. మన చెరువులలో నీళ్లు ఉన్నంతకాలం ఈ రాష్ట్రంలో రాష్ట్ర ప్రజలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నట్టే అన్నారు. రైతులను ఒకటే కోరేది మీ పొలాల దగ్గర కాలువలలో చెత్త చెదారం తీసివేసి కింది వాళ్లకు నీళ్లు పోయేటట్టు చూడండి అన్నారు. ఒకప్పుడు బీడు భూములతో ఉన్న తెలంగాణ నేడు పచ్చదనంతో ఉందంటే మన నీళ్లు మనం కొట్లాడి తెచ్చుకున్న మాట మీకు తెలిసిందే అని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈరాజు, గ్రామ రైతులు ,ఎల్ డి 06 వెంకటాపూర్ లస్కర్ కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ఘనంగా సన్మానించిన నాయకులు.....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం రోజు జనగామ జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ప్రభుత్వ తరపున యాదవ కమ్యూనిటీ అభివృధి కొరకు నిధులు కేటాయించినందుకు గాను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన యాదవ సంఘం నాయకులు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు బనుక సిద్ధి రాజ్ యాదవ్, సర్వల నర్సింగ రాజు యాదవ్, సాదం రాజన్న యాదవ్,పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కానుగంటి ముత్తయ్య యాదవ్, పాండు కృష్ణ యాదవ్, జక్కుల వేణుమాధవ్ యాదవ్, ఎంపిటిసి జల్తారు సంపత్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, సింగరి ప్రశాంత్ యాదవ్, తొట్టె నరేందర్ యాదవ్,పాక శ్రీనివాస్ యాదవ్, కూకట్ల బాలరాజ్ యాదవ్, చెట్కురి కమలాకర్, మంద చంద్రయ్య, జెల్లీ శ్రీనివాస్, బనుక ప్రభాకర్, మారబోయిన ప్రకాష్, రాగం నారాయణ, మర్క సంతోష్, శేఖర్,రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీసీ తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం హర్షణీయం...!

### పట్టణ అధ్యక్షులు కోడూరు మహాత్మ చారి....!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో పట్టణ అధ్యక్షులు కోడూరు మహాత్మ చారి, మండల సీనియర్ నాయకులు దిడ్డిగా రమేష్ లు మాట్లాడుతూ,అసెంబ్లీలో బీసీ కుల గణన కోసం తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం సంతోషకరం అని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో వచ్చినా తరువాత అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని బీసీ కుల గణన కోసం తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం చాలా సంతోషకర విషయమని తెలిపారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి, బట్టి విక్రమార్కకి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ సర్వే ద్వారా సామాజిక ఆర్థిక రాజకీయ మార్పునకు నాంది పలికారు అని తెలియజేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుతుందని, తెలంగాణ సమాజానికి నిజమయిన సుపరిపాలన అందుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు లక్కర్స్ వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ పట్టణ కోశాధికారి మినులాపురం సిద్ధులు, బీసీ సెల్ అధ్యక్షులు దాచుపల్లి నర్సింగరావు, సీనియర్ నాయకులు దాచేపల్లి రాజయ్య, బొమ్మెన రాజయ్య గౌడ్, దేవరకొండ రమేష్, అవధూత శ్రీనివాస్, గోలి బుచ్చిరాజ్, మేక కొమురయ్య, రాగిరు సత్తయ్య, మల్లం శ్రీనివాస్, వెంకన్న, బోసాని బాలరాజు, బేటి కృష్ణమూర్తి, బుర్ర సత్తయ్య, మల్యాల శ్రీనివాస్, పెద్దటి యాదగిరి, పెద్దటి శ్రీనివాస్ ,సూత్రమైన రామకృష్ణ, వలబోజు భాస్కరాచారి, నీల మల్లేశం, పెనువెల్లి వెంకటేష్, మచ్చ సుధాకర్, బండారి మల్లయ్య , కంటెం కరుణాకర్, ఎనువుల కుమార్, ఎనుగుల కనకయ్య, బోసాని మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాదితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సిఎం రిలీఫ్ ఫండ్ సహాయంతో సర్జరీ చేయించుకున్న ల్యాదేల్ల అభిరాం ను పరామర్శించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి .కాజిపేట 47వ బోడగుట్టకు చెందిన అభిరాం అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేరడం జరిగిందనీ హాస్పిటల్ వైద్యులు అతని వైద్య ఖర్చులకు 5 లక్షల ఖర్చు అవుతాయని చెప్పడంతో తండ్రి ల్యాదెల్ల రాజు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసి తమ సమస్య వివరించగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.2 లక్షల 50 వేల రూపాయలు వైద్య ఖర్చుల కొరకు ల్యాదెల్ల అభిరాంకు అందించి చికిత్స చేయించారు. సర్జరి చేసుకుని వచ్చిన ల్యాదేల్ల అభిరాం ను ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి పరామర్శించారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యాదవ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం రోజు అఖిల భారత యాదవ మహాసభ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ మధ్యకాలంలో యాదవ ముద్దుబిడ్డ అనిల్ కుమార్ యాదవ్ గారికి రాజ్యసభ ఎంపీగా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపి, జనగామ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి అనంతరం సీఎం గారికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బనుక సిద్దిరాజు యాదవ్, పట్టణ అధ్యక్షులు కనుగంటి ముత్తయ్య యాదవ్ గార్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యాదవులను గుర్తించి రాజ్యసభ ఎంపీ గా నియమించినందుకు అదేవిధంగా రామన్న రోజుల్లో ప్రతి జిల్లాలో యాదవులకు పెద్దపీట వేయాలని కోరుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు పాండు కృష్ణ యాదవ్, జక్కుల వేణుమాధవ్ యాదవ్, సింగరి ప్రశాంత్ యాదవ్, మంద చంద్రయ్య యాదవ్, గిరి యాదవ్, మేకల సమ్మయ్య యాదవ్, కానుగంటి శేఖర్ యాదవ్, మార్క సంతోష్ యాదవ్, కూకట్ల బాలరాజ్ యాదవ్, చిట్కూరి కమలాకర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బనుక ప్రభాకర్ యాదవ్, దడిగ రవి యాదవ్, మారబోయిన ప్రకాష్ యాదవ్, రాసాల ఉప్పలయ్య యాదవ్, గోదేల బాలరాజు యాదవ్, గాజుల రాజు యాదవ్ ,శేఖర్ యాదవ్, కొండబోయిన పవన్ రాజ్ యాదవ్, పులిగిల్ల శివ యాదవ్, కాల్వ నాగరాజ్ యాదవ్ , వంశీ ,రాగం నారాయణ యాదవ్,ఓదెలు యాదవ్, రాజ్ భరత్ యాదవ్, గద్ద నవీన్ యాదవ్,పి రమేష్,రఘు,బి శ్రీకాంత్,రాజేష్,శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

# పల్లా బోగస్ ఓట్లతో గెలిచినట్టు నిరూపించాలి....!

### కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వాక్యాలను ఖండిస్తున్న.....

### బచ్చన్నపేట టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వద్దేపల్లి ఉపేందర్ రెడ్డి.....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



పల్లా బోగస్ ఓట్లతో గెలిచినట్టు నిరూపించాలిఅని బచ్చన్నపేట టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వద్దేపల్లి ఉపేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళ వారం రోజున విలేకరులతో, మాట్లాడుతూ కొన్ని రోజుల నుండి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్ల తో గెలిచిండు, బోగస్ ఓట్లతో గెలిచిండు అనే వ్యాఖ్యలు, చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రజల ఆదరణతో ప్రజల ఓటుతో గెలిచిన ఎమ్మెల్యే పల్లపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదు అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో దుర్గమ్మ గుడి వద్ద రేపు 10 గంటలకు ప్రమాణం చేద్దాం రమ్మని కొమ్మూరి ప్రతాపరెడ్డికి సవాల్ చేశాడు.....

### రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తుల చోరీ

**చేర్యాల,ఫిబ్రవరి 20 అక్షిత ప్రతినిధి:**

గుర్తుతెలియని వ్యక్తులు రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో దొంగలించిన సంఘటన చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ని ముత్యాల గ్రామంలో చోటుచేసుకుంది. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఇంటి యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల మండలం ముత్యాల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి సామల రామస్వామి ఈనెల 16న కుటుంబ సభ్యులతో కలిసి షిరిడి కి వెళ్లారు.మరుసటి రోజు సాయంత్రం రామస్వామి ఇంటి పక్కనున్న, తాటిపాముల స్రవంతి గమనించి మీ ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయని ఫోన్ ద్వారా తెలుపగా, అదే గ్రామంలో ఉంటున్న రామస్వామి అన్న కుమారుడికి విషయం తెలపడంతో,ఇంటికి వెళ్లి గమనించగా ఇంట్లో ఉన్న వస్తువులన్నీ చిందర వందరగా పడి ఉన్నాయని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడ్డారని రామస్వామికి తెలపడంతో, షిరిడి నుండి కుటుంబ సభ్యులతో రామస్వామి తిరిగివచ్చి మంగళవారం చేర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

# గురుకులాల పనితీరుపై సమీక్షించండి

### విద్యార్థినుల వరుస ఆత్మహత్యలు తీవ్రంగా కలచివేస్తున్నాయి

### విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించడానికి కౌన్సిలర్ల సంఖ్యను పెంచండి

### ప్రభుత్వం నిర్లక్ష్యపూరిత వైఖరిని వీడాలి..ఎమ్మెల్సీ కవిత

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

గురుకుల పాఠశాలల్లో విద్యార్థినుల వరుస ఆత్మహత్యలు కలచివేస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దీనిపై దృష్టి సారించి గురుకుల పాఠశాలల పనితీరుపై సమీక్షించి ఆడబిడ్డల ప్రాణఆలను కాపాడాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. పరీక్షల సమయం కాబట్టి విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు కౌన్సిలర్ల సంఖ్యను పెంచాలని సూచన చేశారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఇమాంపేట ఎస్సీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అస్మిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. మంగళవారం నాడు సూర్యపేట జిల్లా మోతె మండలంలోని బుర్కచెర్ల గ్రామంలో ఆస్మిత తల్లిని, కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ లతో కలిసి ఎమ్మెల్సీ కవిత పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయం చేశారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.... ఎస్సీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అస్మిత ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. అదే పాఠశాలలో కొద్దికాలం క్రితం మరొక విద్యార్థిని కూడా ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. రెండు వారాల క్రితం భువనగిరి గురుకుల పాఠశాలలోనూ ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. ఇలా ఆడపిల్లల వరుస ఆత్మహత్యలు తనను కలచివేశాయని చెప్పారు. గురుకుల పాఠశాలల్లో ఏం జరుగుతోందో అన్నదానిపై సమీక్ష చేయాలని చేతులు జోడించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరీ ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షల ఒత్తిడితో ఉన్నారా అన్నది కూడా ప్రభుత్వం ఆలోచించన చేయాలని సూచించారు. గురుకులాలను ఏర్పాటు చేసి లక్షలాది మంది పిల్లలను చదివిపిస్తున్న నేపథ్యంలో ఇలాంటి వరుస సంఘటనల జరుగుతుంటే ఆందోళన కలిగిస్తుందని స్పష్టం చేశారు. ఆడపిల్లలు సున్నితంగా ఉంటారు కాబట్టి ఆత్మహత్య చేసుకునేంత స్థాయికి ఎందుకు ఒత్తిడి చేస్తున్నారు సిలబస్ బాగలేదా కౌన్సిలర్ల సంఖ్య తక్కువగా ఉందా. మరే సౌకర్యాల కొరత ఉందా సమయానికి నాణ్యమైన ఆహారం అందుతుందా వంటి అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం విద్యా శాఖకు పూర్తి స్థాయి మంత్రి లేరు కాబట్టి సమీక్ష చేయడానికి స్వయంగా ముఖ్యమంత్రియే చొరువ తీసుకోవాలని సూచించారు. పరీక్షల సమయం విద్యార్థుల మానసిక ఒత్తిడిని తొలగించే విధంగా కౌన్సిలర్ల సంఖ్యను పెంచాలని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మార్కులు, ర్యాంకులు అంటూ ఒత్తిడి చేయవద్దని కోరారు. అయితే, విద్యార్థినుల ఆత్మహత్యల సంఘటనల్లో దర్యాప్తు ముందుకు సాగడం లేదని ఆక్షేపించారు. భువనగిరి సంఘటనతో పాటు ఇమాంపేట హాస్టల్ విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర దర్యాప్తు జరిపించడానికి కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్షపూరిత వైఖరిని వీడాలని స్పష్టం చేశారు.పరీక్షలు దగ్గరకు వస్తున్న ఇలాంటి సమయంలో విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రి లేకపోవడం శోచనీయమని విమర్శించారు. తక్షణమే విద్యాశాఖకు మంత్రిని నియమించే దిశగా ముఖ్యమంత్రి చొరవ చూపాలని సూచించారు.



# విజయ సంకల్ప యాత్ర రథాల ప్రారంభోత్సవంలో.అర్శనపల్లి సూర్యారావు.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



దేశం కోసం మోదీ మోదీ కోసం మనం అంటు మంగళవారం భువనగిరి జిల్లా లోని ప్రభుత్వ కలశాలలో భాగ్యలక్ష్మి క్లస్టర్ కు సంబంధించినటువంటి విజయ సంకల్ప యాత్ర రథాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్శనపల్లి సూర్యారావు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ , ఈటెల రాజేందర్ విచ్చేశారు , క్లస్టర్ ఇంచర్జ్ ఎన్.వి.వి.ఎస్ ప్రభాకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్యాశం వెంకటేశ్వార్,జిల్లా అధ్యక్షుడు క్యాశం భాస్కర్,మాజీ ఎం.పి బుర నర్సయ్య గౌడ్, ,పెద్దఎత్తున బీజేపీ కార్యకర్తలు అభిమానులు భువనగిరి జిల్లా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ ఆశీర్వాదంతో భాగ్యలక్ష్మీ క్లస్టర్ విజయ సంకల్ప బస్సుయాత్ర కచ్చితంగా విజయవంతం అవుతుందని భువనగిరి ఎంపీ సీటు గెలిచి ప్రధాని నరేంద్ర మోడీ కి బహుమతి ఇస్తామని అక్కడకి విచ్చేసిన నేతలు తెలియజేశారు.

# సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిది-తెలంగాణ ఉద్యమకారులు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరుడు సర్దార్ సిరిపురం యాదయ్య త్యాగం అనిర్వచనీయమైనదని తెలంగాణ ఉద్యమకారులు ములక సురేష్ బొమ్మెర రామ్మూర్తి బత్తుల సోమయ్య పేర్కొన్నారు.నిన్న సిరిపురం యాదయ్య వర్ధంతి సందర్భంగా డోకుపర్తి సుబ్బారావు ఆధ్వర్యంలో ఖమ్మంలోని అమరవీరుల స్తూపం వద్ద యాదయ్యకు కొవ్వొత్తుల తో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేటట్లు చేశాయని వారి త్యాగాల పునాదుల మీదనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారు ఆశించిన తెలంగాణను సాధించడానికి అందరం కృషి చేయాలని యాదయ్య నూనూగు మీసాల వయసులోని సామాజిక చైతన్య స్పృహతో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉస్మానియా యూనివర్సిటీ గేట్ వద్ద 2010 లో పెట్రోల్ తో ఆత్మబలిదానం చేసుకున్నాడని ఆ త్యాగాలు వృధా కాకూడదని అమరుల ఆశయాల సాధనకై శ్రమించాలని వారు అన్నారు ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన యాదయ్య చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా జీవితాన్ని గడుపుతూ చివరికి అమరత్వ%శీ% తో తెలంగాణకు దిక్సూచిగా నిలిచారని ఆయన అన్నారు. ఖమ్మంలోని ట్యాంక్ బండి పైన ఉస్మానియా గేటు వద్ద సిరిపురం యాదయ్య విగ్రహాన్ని ప్రభుత్వం నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మంచికంటి నరేష్ పగడాల నరేందర్ లింగనబోయిన సతీష్ పాలకుర్తి కృష్ణ బచ్చలి పద్మాచారి ఈదుల రాజేష్ అలవాల నాగేశ్వరావు పోతురాజు రమాదేవి సంగమేశ్వరరావు డాక్టర్ ఆంజనేయులు సత్యనారాయణ దూరా శ్రీనివాస్ శ్రీనివాసరావు అశోక్ సింగ్ పెళ్లూరు విజయకుమార్ అంగడి బిక్షం రామాంజనేయులు ధనుంజయ్ వడ్డీ బోయిన వెంకటేశ్వర్లు తాప్సి లింగయ్య నరసింహ గద్ద వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఇంటర్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించి మిర్యాలగూడ ప్రభుత్వ కళాశాలకు పేరు తీసుకురావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మంగళవారం కళాశాలలో జరిగిన వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆగిన కళాశాల భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయిస్తానన్నారు. విద్యార్థులందరూ కన్నతల్లిని, జన్మభూమిని, ఉన్న వారిని అందరూ గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. జిల్లా ఇంటర్ విద్యా పర్యవేక్షణ అధికారి దస్రునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం సాధించేందుకు కృషి చేయాలన్నారు. క్రమశిక్షణ పట్టుదలతో చదివి అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. డాక్టర్ మువ్వా రామారావు మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యం, ఆహారపు అలవాట్ల గురించి తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సిజేఎస్ఎస్ దివ్యాంగ చైతన్య చార్టర్ ప్రెసిడెంట్ కోల సైదులు ముదిరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ ధనరాజ్, లెక్చరర్లు హెమ్లు నాయక్, పి.వెంకటరమణ, పద్మ, మేరీ, షిబా, బాలాజీ, నయీమ్, ప్రణీత, సూరారెడ్డి లెక్చరర్స్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



# ఆర్టీసీ బస్సు ఆటో ఢీకొని ఒకరి మృతి



**అక్షిత న్యూస్ రాయపర్తి**

రాయపర్తి మండల కేంద్రం లోని ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై హెచ్.పీ గ్యాస్ గోదాం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన గూడెల్లి శ్రీనివాస్ (45) అక్కడికక్కడే మృతి చెందాడు. ముందు వున్న టాటా ఏసీ వాహనాన్ని తప్పించే క్రమంలో ఆర్టీసీ బస్సు వెనుక భాగం ఆటోకు తాకగా ఆటో బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న వ్యక్తి మరణించాడు అని ఈ ప్రమాదంలో ఆటో రెండు ముక్కలుగా విడిపోయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా సంఘటనా స్థలానికి చేరుకున్న రాయపర్తి ఎస్సై వడ్డె సందీప్ కేసు దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోని ఆలగడప గ్రామంలో అక్రమంగా నిర్వహించిన 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని మంగళవారం పోలీసులు పౌరసరఫరాల అధికారులు, పట్టుకున్నారు. ఆలగడప గ్రామంలో రేషన్ కార్డులదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేందుకు 13 క్వింటాళ్ల బియ్యాన్ని (26 బస్తాలు) అక్రమంగా జిల్లా బిక్షం అనే వ్యక్తి ఇంట్లో నిల్వ ఉంచగా నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడి మంగళవారం చేసి స్వాధీనం చేసుకున్నారు. సివిల్ సప్లై డిటి సురేందర్ సింగ్ పంచానామా చేసి బియ్యాన్ని పోలీసుల నుండి తీసుకున్నారు. జిల్లా బిక్షంపై 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు డిటి సురేందర్ సింగ్ తెలిపారు. బిక్షం తెల్ల రేషన్ కార్డు దారుల ఇంటింటికి తిరిగి 12రూపాయలు చొప్పున కిలో బియ్యం కొనుగోలు చేసి 18 రూపాయలకు విక్రయించే వాడని పోలీసులు తెలిపారు. అదేవిధంగా గోగువారిగూడెంలో 30బస్తాల పిడిఎస్ బియ్యం స్వాదినం చేసుకున్నారు.



# ఎంపీ వద్దిరాజుకు గజమాలతో సత్కారం





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను టీం వద్దిరాజు రవిచంద్ర యూత్ గజమాలతో ఘనంగా సత్కరించింది.అసెంబ్లీ ఆవరణలో మంగళవారం సాయంత్రం ఎంపీ రవిచంద్రను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య,సంఘం ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,హైదరాబాద్ నగర శాఖ అధ్యక్షులు ఆర్వీ మహేందర్ తదితరులు పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాలతో సత్కరించారు.యూత్ సభ్యులు రాపర్తి రాజా, నానబాల హరీష్, జెన్నాయికోడే జగన్మోహన్,బోయిన కార్తీక్, గుమ్మడెల్లి హరీష్, జెన్నాయికోడే చంద్రశేఖర్ తదితరులు గజమాలతో ఘనంగా సత్కారం చేశారు.ఆ తర్వాత బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని నివాసంలో ఖమ్మంకు చెందిన ఎంపీ రవిచంద్ర సన్నిహితులు తీగల విజయ్ పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి సన్మానించారు, మిఠాయి తినిపించారు.

# అభివృద్ధి సంక్షేమంలో అందోలును ఆదర్శంగా నిలుపుతా

## రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

## రాయికోడు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**అందోలు, అక్షిత ప్రతినిధి :**

అభివృద్ధి సంక్షేమంలో అందోలు నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతానని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. మంగళవారం



అందోలు నియోజకవర్గ పరిధిలోని రాయికోడ్ మండలంలో ఆయా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.రూ.2.16 కోట్లతో బొగులంపల్లి ఎత్తిపోతల పథకం అదనపు గ్రావిటీ కెనాల్ పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపట్టిన ఎత్తిపోతల పథకాలను రైతులు పార్టీలకతీతంగా కమిటీని ఏర్పాటు చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం రైతుల సాగునీటి అవసరాల కోసం ఎత్తిపోతల పథకం ను ఏర్పాటు చేసి ఇస్తుందని ఆ ఎత్తిపోతల పథకం అలనాపాలనా చూడాల్సిన బాధ్యత రైతులదన్నారు. ఎత్తిపోతల పథకం అలనా పాలన చూడకుంటే ఎన్ని కోట్లు వెచ్చించిన ఎత్తిపోతల పథకమైన నిరుపయోగంగా మారుతుందన్నారు. గత 12 సంవత్సరాల క్రితం 18 కోట్ల రూపాయలతో నిర్మించిన బోగులంపాల్లి ఎత్తిపోతల పథకం ను పట్టించుకునేవారు లేక శిథిలావస్థకు చేరిందని మోటార్లు దొంగలు ఎత్తుకెళ్లారని రైతుల శ్రేయస్సు కోసం తిరిగి ఎత్తిపోతల పథకం నడవడానికి వీలుగా రాయికోడ్ మండలంలోని ఆరు గ్రామాలకు చెందిన 1250 మంది రైతుల 2600 ఎకరాల పంట పొలాలకు సాగునీరు అందించడానికి రెండు కోట్ల 16 లక్షలతో ఎత్తిపోతల పథకం మరమ్మత్తు పనులు అదనపు గ్రావిటీ పైప్ లైన్ లో ఏర్పాటుకు పనులు చేపట్టినట్లు తెలిపారు . నెల రోజుల్లో ఈ పనులన్నీ పూర్తవుతాయని ఈ ఎత్తిపోతల పథకం సవ్యంగా పనిచేయాలంటే ఆరు గ్రామాలకు చెందిన రైతులు కలిసి కమిటీని ఏర్పాటు చేసుకొని కమిటీ ద్వారా ఎత్తిపోతల పథకం ను నడిపించాలన్నారు. ఎత్తిపోతల పథకానికి సంబంధించిన 1250 మంది రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని అవసరమైతే తాను కూడా సమావేశానికి వస్తానని తెలిపారు. త్వరలో బుదేరానుండి సిరూరు వరకు రెండు లైన్ల ఆర్అండ్ బి రోడ్డు ఏర్పాటు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు .ఈ రోడ్డు ఏర్పాటుతో రాయికోడ్ మండలంలోని సింగూరు తీర ప్రాంత గ్రామాల ప్రజలకు ప్రయోజకరం కలుగుతుందన్నారు. ఈ ప్రాంతం పర్యాటక పరంగా కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ రోడ్డు ఏర్పాటుతో రిసాట్లు సైతం ఈ ప్రాంతంలో ఏర్పాటయ్యే అవకాశం ఉందన్నారు.

**- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..**

రూ.30 లక్షలతో కర్చల్ - బొగులంపల్లి ప్రాజెక్టు మెటల్ రోడ్డు నిర్మాణానికి, సింగీతంలో 2.5 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన, సింగీతం, గ్రామంలో రూ.2.5 కోట్లతో,రాయికోడ్ ఎక్స్ రోడ్ వద్ద రూ.20 లక్షలతో ఎన్ హెచ్ఎం నిధులతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కర్చల్ సబ్ స్టేషన్ నుండి బొంగులంపల్లి ప్రాజెక్టు వరకు రూ.30 లక్షల తో మెటల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అల్లపూర్ నుండి షాంశుద్దీన్ పూర్ వరకు 70 లక్షలతో సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాయికోడ్ లోని మోడల్ స్కూల్వద్ద సిసి రోడ్ల నిర్మాణానికి మార్కెట్ కమిటీ నిధులతో చేపట్టనున్న మెటల్ రోడ్డు నిర్మాణానికి, రాయికోడ్ ఎక్స్ రోడ్ వద్ద విద్యుత్ సబస్టేషన్ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపనలు చేశారు.

**- విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి..**

రాయికోడ్ మోడల్ స్కూల్ పాఠశాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనంతరం విద్యార్థులతో మంత్రి సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏమీ లేదని మంత్రి సూచించారు. ఏకాగ్రతతో విద్యాభ్యాసం కొనసాగించాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు కోసం కలలు కంటారని, వారి ఆశలను వమ్ము చేయవద్దన్నారు. కేవలం విద్యావంతులైతే నో, విద్యాదికులమైతేనో కాదు విద్యలో ఒక ధ్యేయం, ఓ విజన్



ఉండడంతోపాటు సంస్కారవంతులు కావాలన్నారు. ఉపాధ్యాయులు ఇది నా పాఠశాల, నా ఆస్తి, నా సంసారం, నా వృత్తి అనే ధోరణిలో ఉపాధ్యాయుతంగా పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సి బాధ్యత ఉపా ధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందంచేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థుల మధ్య కూర్చొని వారితో సరదాగా ముచ్చటిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర రావు జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి ఎస్ ఈ ఇరిగేషన్ మురళీధర్, డిఎంహెచ్వో గాయత్రి, జహీరాబాద్ ఆర్డీవో రాజు, ఎంపీపీ లతా, జడ్పిటిసి మల్లికార్జున్ రెడ్డి,ప్రిన్సిపల్ రజిని కుమారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న విద్యుత్ సర్వీస్ నెంబర్ ఆధార్ లింక్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకంలో భాగంగా తెల్ల రేషన్ కార్డు లేనివారు కూడా ఆధార్ కార్డు కంపల్సరీ కరెంటు సర్వీస్ నెంబర్ కు లింకు చేయించుకోవాలని, ప్రజా పాలనలో అప్లై చేసుకున్న రిసిప్ట్ నెంబర్ కూడా లింక్ చేయించుకోగలరు.. గృహ జ్యోతి పథకానికి తెల్ల రేషన్ కార్డు ఉన్నవాళ్లందరికీ 200 యూనిట్ల లోపు సంక్షేమ పథకం వర్తిస్తుందని గృహజ్యోతి పథకానికి కావాల్సిన పత్రాలు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ప్రజా పాలనలో అప్లై చేసుకున్న రిసిప్ట్ నెంబర్, ఎవరైతే కరెంటు వాడుకుంటున్నారో వారికి సంబంధించిన ఫోన్ నెంబర్ లింకు చేయటానికి మీకు సంబంధించిన ప్రాంతాలలో లైన్మెన్లకు గాని, కరెంటు ఆఫీసులలో లింకు చేస్తున్నారు. విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ ఉద్యోగులు ఫోన్ చేస్తే వివరాలు ఇచ్చి సహకరించగలరని మారం శ్రీనివాస్ టౌన్ వన్. లైన్ స్పెక్టర్, బచ్చు రామచందర్ టౌన్ టు. లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్ గౌస్, శ్రీధర్, ముత్యాలు, గాలిబు కోరారు.

## మేడారం జాతర ఎఫెక్ట్? సాధారణ ప్రయాణీకులకు టీఎస్ఆర్టీసీ అలర్ట్!

### జాతరకు వెళ్లే భక్తుల కోసం టీఆర్టీసీ (6) వేల ప్రత్యేక బస్సుల ఏర్పాటు

### జాతం సమయంలో ఆర్టీసీ సిబ్బందికి సహకారానికి టీఎస్ఆర్టీసీ రిక్వెస్ట్!

**అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న విషయం తెలిసిందే! అయితే ఈ మహా జాతరకు వెళ్లే భక్తుల కోసం తెలంగాణ ఆర్టీసీ (6) వేలప్రత్యేకబస్సులను నడుపుతోంది.రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బస్సులు ఇప్పటికే మేడారానికి వెళ్లాయి. ముఖ్యంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో (51)క్యాంపులను ఏర్పాటు చేసిఅక్కడినుంచిఈ ప్రత్యేక బస్సుల ను మేడారానికి నడుపుతున్నాయి.కాగా రెండేళ్లకోసారి జరిగే ఈ మహా జాతరలో భక్తులరద్దీకి అనుగుణంగా నే ఈ(6 )వేల ప్రత్యేక బస్సులను నడపుతోంది. అయితే జాతరకు మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు భక్తులకు అసౌకర్యం కలగకుండా యాజమాన్యం అన్ని చర్యలు తీసుకుంటోంది. భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఇంత పెద్దమొత్తంలో



బస్సులను మేడారం జాతరకు నడుపుతున్నందున రెగ్యులర్ సర్వీసులను తగ్గించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. దీంతో సాధారణ ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలిగే అవకాశం ఉందని అన్నారు. జాతర సమయం లో భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని సాధారణ ప్రయాణీకులకు టీఎస్ ఆర్టీసీ రిక్వెస్ట్ చేసింది. జాతర పూర్తయ్యేవరకు తగు ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరింది. అయితే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరిగే మేడారం జాతరకు సమాంతరంగా 24 చోట్ల సమ్మక్క-సారలమ్మ మినీ జాతరలకు కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామం, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని గోలివాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా ఓబులాపూర్ గ్రామం, జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చిల్వ కుదూర్ గ్రామాల్లో జరిగే జాతరలకు భక్తులు భారీగా తరలివస్తారు. ఈ జిల్లాల కలక్టర్లు ఇటీవల వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సురక్షితమైన తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్ల సౌకర్యాలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య పనులు చేపట్టనున్నారు. ఈ ఆలయాల వద్ద వృద్ధులు, వికలాంగులు, గర్భిణుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఉంటాయి. ఆయా ఆలయాల చుట్టూ సీసీ రోడ్లు వేయడం, లైటింగ్ ఏర్పాట్లు చేయడం, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ స్థలాలను అధికారులు ఏర్పాటు చేశారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటారు.

# తెలుగు భాషాభివృద్ధికి ఓయూ దోహదం

తెలుగు మన మాతృ భాష. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరుగుతున్నది. కొన్ని కేంద్ర విద్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులు తెలుగు చదవకుండానే పదో తరగతి పూర్తి చేసుకుంటున్నారు. పదో తరగతి వరకు తెలుగు తప్పనిసరి చేస్తూ ఇరు రాష్ట్రాలు ఉత్తర్వులు జారీ చేశాయి. కానీ, అది అమలుకు నోచుకోవడం లేదు. మృత భాషల జాబితాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల మాతృభాష చేరబోతున్నట్టు ఐరాస హెచ్చరించిందంటేనే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.పొరుగు రాష్ట్రాలు, ఇతర దేశాల ప్రజలకు తమ మాతృభాషపై ఎక్కువ అభిమానం ఉంటుంది. వారు ప్రతి ఒక్కరితో మాతృభాషలోనే మాట్లాడతారు. కానీ, మన దగ్గర అందుకు భిన్నమైన పరిస్థితి ఉన్నది. 'ఇద్దరు తెలుగువారు కలిస్తే తెలుగు తప్ప అన్ని భాషలు మాట్లాడుతారు' అనే అపవాదు ఉన్నది. రష్యా, చైనా, జపాన్ తదితర దేశాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలలో మాతృభాషను నేర్చుకున్నవారికే ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం ఉంటుంది. తెలుగు భాష కళతప్పుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగు భాషాభివృద్ధికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నడుం బిగించింది. ఏండ్లుగా ఆ దిశగా ఓయూ కృషి చేస్తున్నది. అందులో భాగంగానే తెలుగు సాహిత్య మహాసభ- 2024 పేరిట ఈ నెల 15, 16, 17 తేదీల్లో మూడు రోజుల పాటు సదస్సులు నిర్వహిస్తున్నది. దేశవ్యాప్తంగా ఉన్న తెలుగు శాఖాధ్యక్షులు, ఆచార్యులు, ఉపన్యాసకులు, కళాశాలల్లోని బోధనా ఉపన్యాసకులు, పాఠశాలల్లోని తెలుగు పండితులు, తెలుగు సాహిత్యాభివృద్ధికి కృషి చేస్తున్న కవులు, కళాకారులు ఇందులో పాల్గొంటున్నారు. చర్చలు, సమావేశాలు, పత్ర సమర్పణలు, కవి సమ్మేళనాలు నిర్వహించి తెలుగు భాషకు, తెలుగు పరిశోధనకు ఒక చక్కని దశను నిర్మించనున్నారు. ఘన చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ప్రారంభమై వందేండ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న తెలుగు సాహిత్య మహాసభలకు ఎంతో ప్రాధాన్యమున్నది. పరిశోధన రంగంలో ఓయూ తెలుగు శాఖ అద్భుతంగా రాణిస్తున్నది. ఓయూ ఆచార్యులు పరిశోధన రంగంలో ప్రతిభను చూపుతూ దేశ, విదేశాల్లో పేరు, ప్రఖ్యాతులు సంపాదిస్తున్నారు.



తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేస్తున్న వ్యక్తులు, వ్యవస్థలు, సంస్థలు, సంఘాలు, విశ్వవిద్యాలయాలను ఒకే వేదిక మీదకు తీసుకురావడమే తెలుగు సాహిత్య మహాసభల ప్రధాన ఉద్దేశం. తద్వారా తెలుగు పరిశోధనకు ఒక దశను నిర్దేశించాలన్నదే మహాసభ లక్ష్యం.మనదేశంలోని 25 విశ్వవిద్యాలయాలకు చెందిన సుమారు 150 మంది తెలుగు శాఖ అధ్యక్షులు, ప్రొఫెసర్లు తెలుగు సాహిత్యంలోని కవిత, కథ, గేయం, పాట, పరిశోధన, విమర్శ, నవల, జానపద సాహిత్యం మొదలైన అనేక అంశాలపై పత్ర సమర్పణ చేస్తారు. ఆర్ట్స్ కళాశాల వేదికగా జరిగే ఈ మహాసభకు తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ సి.కాశీం కన్వీనర్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రొఫెసర్లు ఎన్.గోపి, ఆర్.లింబాద్రి, డి.రవీందర్, తంగెడ కిషన్‌రావు తదితరులు పాల్గొంటున్నారు.తెలుగు భాషలో చదివితే ఉద్యోగాలు రావనే భ్రమ ప్రజల్లో ఉన్నది. ఆ భ్రమ నుంచి ప్రజలు బయటికి రావాల్సిన అవసరం ఉన్నది. ఆంగ్ల భాషపై అభిమానం ఉంటే తప్పు లేదు. కానీ, మాతృభాషపై మమకారం పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. తెలుగు భాషపై పట్టున్న వారు మీడియాలో రాణిస్తున్నారు. ఆకర్షణీయమైన వేతనాలు పొందుతున్నారు. తెలుగు మాధ్యమంలో చదివిన వారికి పోటీ పరీక్షల్లో గ్రేస్ మార్కులు కలపాలి. పేదలు లక్షలు పెట్టి ఆంగ్ల మాధ్యమంలో చదవలేరు, కాబట్టి వారికి జీవనోపాధి కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని కోరుతూ 'జీవనోపాధి భాష- తెలుగు' అనే అంశంపై విజ్ఞాపన పత్రాలను ప్రభుత్వానికి సమర్పించాలి.అదే సమయంలో తెలుగు భాషాభివృద్ధికి ప్రత్యక్షంగా కృషి చేస్తున్న భాషోపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో పని చేస్తున్న భాషోపాధ్యాయులకు పదోన్నతులు లభించడం లేదు. తెలుగు భాషోపాధ్యాయులుగా ఉద్యోగంలో చేరి భాషోపాధ్యాయులుగానే చాలామంది పదవీ విరమణ చేయాల్సి వస్తున్నది. ఇతర ఏ శాఖలోనూ ఈ పరిస్థితి లేదు. నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు విద్యా శాఖను ఏ మంత్రికీ కేటాయించలేదు. ఉపాధ్యాయ సంఘాలు, ప్రతినిధులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులతో త్వరలో సమావేశమై సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో ఆయనతో సమావేశం కోసం ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారు. మార్చి నుంచి పదవీ విరమణలు ప్రారంభమవుతాయి. కాబట్టి సీనియర్ ఉపాధ్యాయులకు నష్టం కలగకుండా వీలైనంత త్వరగా పదోన్నతులు కల్పించాలి. ఈ మేరకు ఓయూ తెలుగు సాహిత్య మహాసభ కూడా తీర్మానం చేయాలి. తెలుగు భాష కోసం నిరంతరం కృషి చేస్తున్న భాషోపాధ్యాయులకు తెలుగు సాహిత్య మహాసభ కూడా తోడ్పాటు అందిస్తుందనే ఆశిస్తున్నాం.

# పాక్ ఎన్నికలపై ప్రశ్నలు

పాకిస్థాన్‌కు, ప్రజాస్వామ్యానికి ఎప్పుడూ చుక్కెదురే. భారత్‌తోపాటే స్వాతంత్ర్యం పొందిన పొరుగుదేశంలో ఎక్కువకాలం సైనిక పాలనే కొనసాగింది. సైనిక ఆధిపత్యం కింద ఓటు నిరంతరం నలుగుతూనే ఉంది. గత 75 ఏండ్లలో సగభాగం ప్రత్యక్ష సైనిక పాలన కిందే గడిచిపోయింది. మిగిలిన సగభాగంలో కూడా పరోక్ష సైనిక ఆధిపత్యం కిందనే పౌరప్రభుత్వాలు పనిచేశాయి. తాజాగా పాకిస్థాన్‌లో జరిగిన ఎన్నికల్లో నెలకొన్న ప్రతిష్టంభనను ఈ నేపథ్యంలో నుంచి గమనించాల్సి ఉంది. పైగా చివరి ఐదుగురు ప్రధానమంత్రులు విచారణలకు, శిక్షలకు గురికావడం కూడా ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలి. హోరాహోరీగా, ఉత్కంఠ మధ్య జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు. అయితే ప్రస్తుతం రకరకాల కేసుల్లో జైలులో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ప్రజల్లో తనపై ఉన్న అభిమానం పూర్తిగా తగ్గలేదని నిరూపించుకున్నారు. 265 స్థానాలు గల జాతీయ చట్టసభలో ఆయన నేతృత్వంలోని పాకిస్థాన్ తెహరీక్ ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీకి చెందిన అభ్యర్థుల్లో వందమంది దాకా విజయం సాధించడం విశేషం. పీటీఐపై నిషేధం విధించడంతో ఆ పార్టీకి చెందినవారంతా స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాల్సి వచ్చింది.

ఇమ్రాన్ పార్టీకి గుర్తింపు లేనందున మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు చెందిన పీఎంఎల్ (ఎన్) 75 సీట్లతో అతిపెద్ద పార్టీగా ముందుకు రావడం పాక్ రాజకీయ వైచిత్రి.సైన్యం అండదండలతో పోటీ చేసిన నవాజ్ షరీఫ్ పార్టీ మూడోవంతు కంటే తక్కువ స్థానాలకు పరిమితం కావడం, సైన్యం ఏమాత్రం ఇష్టపడని ఇమ్రాన్ పార్టీ అనధికార (స్వతంత్ర) అభ్యర్థులు గణనీయమైన స్థానాలు దక్కించుకోవడం ప్రజలు ఎటువైపు ఉన్నారో తెలియజేస్తున్నది. పాకిస్థాన్ రాజకీయాల్లో ఇప్పటికీ సైన్యం చక్రం తిప్పుతుండటాన్ని ఇది సూచిస్తున్నది. మరో మాజీ ప్రధాని ఆసిఫ్ అలీ జర్దారీకి చెందిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ 56 స్థానాలతో మూడో స్థానంలో నిలిచింది. పొత్తుపై షరీఫ్, జర్దారీ పార్టీల మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి. సైన్యం కనుసన్నల్లో ఈ రెండు పార్టీలు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. బిలావల్ భుట్టోను ప్రధానిని చేయాలని జర్దారీ డిమాండ్ చేస్తున్నట్టు వార్తలొస్తున్నాయి. పాకిస్థాన్ ఎన్నికలపై అమెరికా, యూరప్ దేశాలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తుండటం గమనార్హం. సైన్యం జోక్యం చేసుకుని రిగ్గింగ్ జరిపించిందని, ఎన్నికల నిర్వహణపై నిజనిర్ధారణ జరిపించాలని పలువురు కాంగ్రెస్ సభ్యులు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు విజ్ఞప్తి చేశారు. భావ ప్రకటనాస్వేచ్ఛపై అనవసరమైన నియంత్రణలు విధిస్తున్నారని, మీడియాపై ఆంక్షలు విధించారని అమెరికా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేసింది. కాగా, కొన్ని పార్టీలు పోటీ చేయలేని పరిస్థితి కల్పించడం ద్వారా సమానావకాశాలను దెబ్బతీశారని యూరోపియన్ యూనియన్ ఆరోపిస్తున్నది. బ్రిటన్ కూడా దాదాపుగా ఇదే తరహాలో స్పందించింది. ఇమ్రాన్ పార్టీ నాయకులు, మద్దతుదారులపై వేధింపులు, అరెస్టులు, సుదీర్ఘ నిర్బంధాలు అమలవుతున్నాయని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల సంఘం చేసిన ప్రకటన ఎన్నికలు జరిపిన తీరును ప్రశ్నార్థకం చేస్తున్నది. తమ పార్టీని ఎన్నికల పోటీలో లేకుండా సైన్యం కుట్రలు పన్నుతున్నదని, ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని ఇమ్రాన్ ఆరోపిస్తున్నారు. ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, కావాలనే ఫలితాలను ఆలస్యం చేశారని ఆరోపిస్తూ పీటీఐతో పాటు మరికొన్ని పార్టీలు నిరసనలకు దిగాయి. ఎన్నికల్లో అక్రమాలపై ఆందోళన బాట పడతామని ఇమ్రాన్ పార్టీ ప్రకటించడం రాజకీయ అస్థిరత మరికొంతకాలం పాటు కొనసాగుతుందని సూచిస్తున్నది.ది.

# రిటైర్ అయ్యి ఇంటి దగ్గర ఉంటున్న వాళ్ల కోసమే ఈ స్పెషల్ సర్వీస్!

మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బందిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు.సీనియర్ సిటిజన్లకు పెన్షన్లు వస్తుంటాయి. ఎంతోకొంత పొదుపు సొమ్మూ ఉంటుంది. లేనిదల్లా.. ఉత్సాహమే. ఆ ఒక్కటి అందించగలిగితే.. అరవైలలో ఇరవై వచ్చేస్తుంది. బాక్సర్ వేసుకుని, బ్యాక్‌ప్యాక్ తగిలించుకుని టూర్లకు సిద్ధం అవుతారు. ఢిల్లీకి చెందిన 'సీనియర్ వరల్డ్' అనే సంస్థ ఆ వయోధిక యాత్రికులకు టూర్ ఆపరేటర్‌గా వ్యవహరిస్తుంది. రంగురంగుల చేపలు, పగడాల దిబ్బలతో కనువిందు చేసే సముద్ర గర్భంలో ఈదులాడటం అంటే కలల ప్రపంచంలో అడుగుపెట్టడమే. కాకపోతే.. సాహస విన్యాసాలు చేయడం, పర్వతాలను అధిరోహించడం పెద్దలకు తలకుమించిన పనిలా అనిపిస్తుంది. అంతరిస్క్ ఎందుకని.. ఏ కాశీయాత్రకో పరిమితం అవుతారు. ఇప్పుడు అదంతా గతం. వృద్ధులను సుదూర పర్యటనలకు తీసుకెళ్లడానికి, వారికి సాహసకృత్యాలను పరిచయం చేయడానికి కొన్ని సంస్థలు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించాయి. వాటిలో ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌కు చెందిన'సీనియర్ వరల్డ్' ప్రముఖమైంది. దీన్ని రాహుల్ గుప్తా, ఎంపీ దీపు అనే జంట ఆంత్రప్రెన్యూర్స్ ప్రారంభించారు.


మొదట్లో సంస్థ సేవలు ఆన్‌లైన్‌లో వృద్ధులకు జీవనశైలి చిట్కాలు అందించడానికి, అవసరమైన వస్తువులు సరఫరా చేయడానికే పరిమితం. క్రమంగా యాత్రలకూ విస్తరించారు. తొలి ప్రయాణికులు ఢిల్లీ వాస్తవ్యులైన.. కెకె రిఖీ, ఆయన భార్య సుధ. ఇద్దరూ 70లలో ఉన్నవాళ్లే. రిఖీ ఆర్మీ ఉద్యోగి కావడంతో క్షణం కూడా తీరిక ఉండేది కాదు. దీంతో ఆ దంపతులు తరచూ తమ



పర్యటనలను వాయిదా వేసుకునేవారు. ఆ వెలితిని తీర్చుకునేందుకు రిఖీ రిటైర్మెంట్ తర్వాత.. సీనియర్ వరల్డ్‌ను ఆశ్రయించారు. గడచిన రెండేండ్లలో మూడుసార్లు ప్రపంచాన్ని చుట్టొచ్చారు ఇద్దరూ. సీనియర్ వరల్డ్ ఇప్పటివరకు 200కు పైగా ట్రిప్పులు వేసింది. వీటిలో భూటాన్, ఇండోనేసియా, సింగపూర్, కెన్యా సహా పాతిక విదేశాలు ఉన్నాయి.సుదూర ప్రయాణాలు పెద్దలకు సవాలే. ఓ వయసుకు వచ్చాక ఏదో ఒక ఆరోగ్య సమస్య వారిని ఇబ్బందిపెడుతూ ఉంటుంది. అందుకే, పర్యాటక బృందం బాగోగులు చూసుకోవడానికి ఓ నిపుణుడైన కేర్ మేనేజర్ ఉంటాడు. 'ఎన్నో ఏండ్ల నుంచీ కలలుగా మిగిలిపోయిన యాత్రా స్వప్నాలను నిజం చేయడమే మా లక్ష్యం. ప్రయాణికుల భద్రత మా తొలి ప్రాధాన్యం' అంటారు సీనియర్ వరల్డ్ సహ-వ్యవస్థాపకురాలు దీపు. ఇటీవలి పర్యటనలో ఒక యాత్రికుడికి కౌలాలంపూర్‌లో గుండెపోటు వచ్చింది. టూర్ మేనేజర్ అతని సంరక్షణ బాధ్యతలు తీసుకున్నాడు. ప్రాణాలనూ కాపాడాడు. ఇప్పటివరకు 5,000 మంది పెద్దలు 'సీనియర్ వరల్డ్' సేవలను వినియోగించుకున్నారు. చార్జీలు.. ఐదు రాత్రులకు ఒక్కరికి 50,000 రూపాయల నుంచి చార్జీలు మొదలవుతాయి.

## వృద్ధాప్యం భారం కావొద్దు..

గురుగ్రామ్‌లో 2006లో ఓ టెలికాం కంపెనీలో పనిచేస్తున్నప్పుడు.. దీపు, గుప్తా తొలిసారి కలుసుకున్నారు. ఇద్దరివీ ఒకే రకం ఆలోచనలు. పెద్దలు తమ జీవితాన్ని తమకు నచ్చినట్టు, ఎవ్వరి మీదా ఆధారపడకుండా గడిపేట్టు ఓ ప్రాజెక్ట్ డిజైన్ చేయాలని భావించారు. తమ కార్పొరేట్ బాధ్యతలను సమన్వయం చేసుకుంటూనే పెద్దల కోసం పనిచేసే దిశగా అడుగులు వేశారు. సాధారణంగా వయసు మీద పడుతున్న కొద్దీ శారీరక, మానసిక సమస్యలు చుట్టుముడతాయి. ఇట్టే కుంగుబాటుకు లోనవుతారు. కాబట్టి, పెద్దలు వృద్ధాప్యాన్ని భారంగా భావించకుండా, దాన్నో సానుకూలమైన మార్పుగా భావించేలా.. తమ సేవలను అందుబాటులోకి తెచ్చారు. వారికి నమ్మకమైన సేవలను అందిస్తూ మన్ననలను చూరగొన్నారు. అలా సీనియర్ వరల్డ్‌ను ఫేస్‌బుక్‌లో అనుసరించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ వచ్చింది. ఇప్పుడు దాదాపు మూడు లక్షలకు చేరుకుంది.దీపు, గుప్తా తమ సంస్థను ఎక్స్‌ప్రెస్, ఎంగేజ్, ఎక్స్‌ప్లోర్, ఎంజాయ్ అనే నాలుగు 'ఈ'ల చుట్టూ నిర్మించుకున్నారు. అన్నట్టు వీరికి 'సిల్వర్ వింగ్స్' అనే యాప్ కూడా ఉంది. దీని ద్వారా వివిధ ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నారు. ఇందులో పజిల్స్, క్విజ్‌లు, ఫిట్‌నెస్ చిట్కాలు, ధ్యానం, ఆరోగ్యానికి సంబంధించిన వీడియోలు ఉంటాయి. అలా వృద్ధులుమానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా తమవంతు ప్రయత్నిస్తున్నారు. సామాజికంగా చురుగ్గా ఉండేందుకు సాయపడుతున్నారు. మలిసంధ్యలో ఉన్నవారికి.. ప్రపంచం ఎంతో అందమైందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. 'ఇలాంటి సంస్థలు అందుబాటులో ఉంటే మన సంశయాలన్నీ పక్కన పెట్టేసి ప్రతి క్షణాన్నీ పరిపూర్ణంగా ఆస్వాదించవచ్చు' అంటారు గురుగ్రామ్‌కు చెందిన 70 ఏండ్ల పరమ్‌జీత్ ఖరల్. ప్రయాణాలు మనిషికి కొత్త గాలిని పరిచయం చేస్తాయి. కొత్త జ్ఞాపకాలను మూటగట్టి ఇస్తాయి. ఈ దశలో వయోధికులకు కావలసింది కూడా ఆ కొద్దిపాటి మార్పే.



# మోడీ మోతకు మరోవైపు నిజాలేంటి?

మొన్నటి శాసనసభ ఎన్నికల్లో అనూహ్య విజయం తర్వాత, బీహార్ యూ టర్న్ మాష్టర్ నితీశ్ కుమార్‌తో మళ్లీ కలిసిన తర్వాత బిజెపి నేతల హడావుడికి అంతే లేకుండా పోతున్నది. తెలుగునాట నితీశ్‌తో పోటీ పడదగిన ఒకే ఒక నాయకుడు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వంటివారు వారి పొత్తు కోసం పాకులాడటం దాన్ని మరింత పెంచింది. పార్లమెంటు చివరి సమావేశాలలో ప్రతిపక్షాలు లేవనెత్తిన కీలక సమస్యలపై సమగ్ర చర్చకు సిద్ధం కాలేకపో యారు గానీ 2024లో మళ్లీ గెలిచి 2028లో అవిశ్వాస తీర్మా నం ఎదుర్కొంటానని ప్రధాని మోడీ గొప్పలు పోయారు. ఈలోగా వివిధ మీడియా సంస్థలు ఒపీనియన్ పోల్స్, మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వేలు అంటూ మోడీ కీర్తనల్లో మునిగి తేలా యి. మోడీనే మరోసారి రాబోతున్నాడనీ, 'ఇండియా' వేదిక కూలిపోతున్నదనీ వీటి సారాంశంగా వుంది. అయితే మోడీ పాలన పీఠమైన ఢిల్లీ సరిహద్దులలో మాత్రం ఇరుగు పొరుగు రాష్ట్రాల నుంచి ప్రవాహంలా వచ్చిన రైతులను నిలవేసి వారి దారిలో ముళ్లు వేసి వారిపై బాష్పవాయు గోళాలు ప్రయోగించి నానా నిర్బంధానికి పాల్పడుతున్నారు. ఇవేవీ మోడియా దృష్టిలో పెద్ద విషయాలే కావు.

### సుప్రీం షాకుల సంకేతం

అదే విధంగా అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల బాండ్లను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించడం కూడా పెద్ద విషయం కాలేకపోయింది! అక్రమ ధనంపై పోరాడే అపర విక్రమార్కుడిలా ఆకాశానికెత్తబడిన మోడీ మహాశ యుడు ఆ పేరుతో తీసుకొచ్చిన రెండు చర్యలు ఘోరంగా విఫలం కావడం సమస్య కాలేదు. నోట్ల రద్దు ప్రకటించిన పుడు నల్ల సంస్థలు, ఆర్థికవేత్తలు స్వాగతించారు గాని బిజెపి ప్రతినిధి, మాజీ న్యాయమంత్రి రవిశంకర్ ప్రసాద్ వంటి వారు బాహాటంగా విభేదించారు. రాజ్యాంగ పరంగా అత్యున్నత న్యాయస్థానం గనక తీర్పును గౌరవిస్తాము గాని తమ చట్టం సరైందనన్నారు. ఎన్నికల బాండ్ల ద్వారా వచ్చిన మొత్తం నిధులలో 90 శాతం బిజెపికే దక్కాయంటే దాని వెనక వ్యూహమేమిటో తెలుస్తుంది. ఇంత భారీ మొత్తాలు ఇచ్చిన వారు ఊరికే వదిలిపెడతారా? క్విడ్ ప్రోకో తరహాలో పనులు చేయించుకోవడానికే కదా అని సుప్రీంలో ప్రధాన న్యాయమూర్తి స్వయంగా ప్రశ్నించారు. అయినా సరే, ఈ వైరుధ్యాన్ని మన మీడియాలో ఎక్కడా ప్రముఖంగా చెప్పకుండా మామూలు వార్తగా నివేదించడం విచిత్రమేమీ కాదు. టిడిపి అధ్యక్షుడు అచ్చెంనాయుడు కూడా వైసిపి కోణంలో తప్ప బిజెపి ప్రధానమని అనలేకపోయారు. వాస్తవానికి నోట్ల రద్దుపై కూడా సుప్రీం కోర్టు సాంకేతికంగా ఏమీ చేయలేమన్నది కానీ సమర్థించిందని చెప్పలేము. అవినీతిపై పోరాడే మహాయోధుడుగా కీర్తించబడుతున్న మోడీ వాస్తవంలో రహస్య లావాదేవీలను చట్టబద్దం చేయడానికే కారకులయ్యారని ఈ రెండు ఉదంతాలు స్పష్టం చేశాయి. రామమందిర ప్రాణప్రతిష్టను శంకరాచార్యులే తిరస్కరించారు. బిజెపి ఎం.పి బ్రిజ్‌భూషణ్ బాక్సింగ్ క్రీడాకారిణుల పట్ల తప్పుగా ప్రవర్తించారంటూ ఇదే సుప్రీంకోర్టు ఆయనపై వేటు వేసింది. బిల్కిస్ బానోపై అమానుషకాండ కేసులో నిందితులను అడ్డగోలుగా విడుదల చేయడాన్ని అభిశంసించింది. కేరళ, తమిళనాడు వేసిన కేసుల విచారణలో గవర్నర్ల పెత్తనాన్ని తప్పు పట్టింది. ఇవన్నీ కూడా కేంద్రానికి అత్యున్నత న్యాయస్థానానికి మధ్య జరిగినవే. అయినా సరే మోడీని గానీ ఆయన పార్టీ బిజెపిని గానీ క్యాప్షన్లు మాత్రమే. ప్రధానిగా మోడీకి అనుకూలంగా సర్వే వచ్చిందన్నారు. కాని అందులోనే తర్వాత ఎవరనే ఓటింగు కూడా తీసుకున్నారు. 25 శాతం అమిత్ షాను, 19 శాతం యోగి ఆదిత్యనాథ్‌ను ఎన్నుకున్నారట, మోడీకి తిరుగులేదంటూనే వారసుడి గురించిన అభిప్రాయ సేకరణ దేనికి చేసినట్టు? మోడీని రాహుల్‌గాంధీని పోటీగా చూపితే సహజంగా మోడీ రావడంలో ఆశ్చర్యం లేదు. కానీ మోడీ పాలనపై ఏమంటున్నారో తెలుసా! ఉదాహరణకు ఇదే 'మూడ్' సర్వేలో పాల్గొన్నవారిలో 62 శాతం మంది తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని స్పష్టంగా చెప్పారు. వారిలోనూ 33 శాతం మంది తమ పరిస్థితి 2014 కన్నా (అంటే మోడీ రాకముందు కన్నా) అధ్వాన్నమైందన్నారు. మరో 29 శాతం మంది కటాకటిగా నెట్టుకొస్తున్నామన్నారు. ఈ రెండు రకాల స్పందనలు కలిపి చూస్తే 95 శాతం మంది ధరల దెబ్బతో తల్లడిల్లుతున్నారన్నమాట. ఇంత పెద్ద సంఖ్యలో స్పందన వచ్చిన ప్రశ్న ఈ సర్వేలో మరేదీ లేదు. ప్రస్తుత పరిస్థితి మాత్రమే గాక భవిష్యత్ గురించి కూడా చాలామందిలో పెద్ద అంచనాలు లేవు. ఎందుకంటే 66 శాతం మంది తమ ఆదాయాలు పెరుగుతాయనే ఆశ లేదన్నారు. 30 శాతం మంది ధరల కారణంగా తమ జీవన స్థితి ఇంకా క్షీణిస్తుందని భయపడుతున్నారు. ధరల నియంత్రణలో వైఫల్యమే మోడీ సర్కారు పెద్ద లోపమని 'కోహర్ట్' చేసిన సర్వేలో 26 శాతం మంది చెప్పారట. విశేషమేమంటే రిజర్వుబ్యాంకు వినియోగదారుల విశ్వాస స్థాయిపై ఫిబ్రవరి 8న విడుదల చేసిన సర్వే ఫలితాలలో కూడా 9.2 శాతం పెరుగుదలే కనిపించింది. ఆర్‌బిఐ అధికారి మైఖేల్ దేవవ్రత ఇదే విషయం వివరిస్తూ వినియోగదారులలో భవిష్యత్‌పై అవిశ్వాసమే ఎక్కువగా వుందన్నారు.




డబ్బు నివారణ అన్నారు గాని వాస్తవంలో దొంగ డబ్బు చట్టబద్దమై నోట్ల చలామణి పెరిగి సామాన్య వ్యాపారులే చితికిపోయారు. రాజకీయ పార్టీలకు రహస్య నిధులను అందజేయకుండా నిరోధించే పేరిట తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని స్వయానా సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. పారదర్శకత పెంచుతామంటూ తెచ్చిన ఈ బాండ్లు వాస్తవంలో ఇచ్చేవారెవరో పుచ్చుకునేవారెవరో తెలియకుండా కార్పొరేట్లు కాషాయ దళాలకు నిధులు సమకూర్చే సదుపాయమైందనేది బహిరంగ రహస్యమే. దాన్ని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ నిస్సిగ్గుగా సమర్థించారు. తీర్పు వచ్చాక కూడా ప్రతిపక్షాలు, స్వచ్ఛంద ఆక్షేపించేందుకు ఇవేవీ అక్కరకు రాలేదు.

### ప్రజలు అది కూడా చెప్పారే?

మోడీ సర్కారు విజయాలకు తప్ప విమర్శలకు మన మీడియాలో ఫోకస్ వుండదు. రాష్ట్రాల స్థాయిలోనూ బిజెపికి అనుకూలంగా వుండే వారికే ఇతోధిక ప్రచారం. అయితే నిజాలు పూర్తిగా దాచడం కూడా కుదిరేపని కాదు. ఉదాహరణకు ఎంతో ప్రచారంలో పెట్టిన 'మూడ్' సర్వేలో కూడా బిజెపి పాలన నిజ స్వరూపాన్ని చెప్పే అనేక అంశాలు న్నాయి. విశ్వగురు ప్రపంచమంతా మనకేసి చూడటం వంటి వన్నీ నిరాధారమైన

### భారాల భారతం, కుబేరులకు సమర్పణం

నిరుద్యోగ సమస్య తీవ్ర సవాలుగా వుందని 71 శాతం మంది చెప్పారు. అందులోనూ 54 శాతం మంది చాలా తీవ్రంగా వుందన్నారు. ఈ సమస్య ఎంత తీవ్రంగా వుందంటే అయిదేళ్ల కిందటే 2019 లోనే కేంద్రం నిరుద్యోగం తాలూకూ డేటాను తొలగించేసింది. ఎన్నికల తర్వాతనే ఆ వివరాలు వెల్లడిస్తామన్న ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా కేంద్ర గణాంక విభాగం నుంచి ఇద్దరు రాజీనామా చేశారు.

# నగ ఘల్లుమంది!

నాట్యానికి పరవశించి పాడే కాలి అందియల్లో, చెంగు చెంగున దుమికే లేగదూడల మెడల్లో ఇత్తడి గజ్జెలు మోగుతుంటాయి. ఆ మువ్వల చప్పుడు మనసును ఆహ్లాదపరుస్తుంది. చూడగానే మదిలో మధురానుభూతి కలుగుతుంది. ఎద ఝల్లుమనిపించే ఆ సిరిసిరి మువ్వలతో నగలనూ ఘల్లుమనిపిస్తున్నారు నేటి డిజైనర్లు. 'ఘుంఘ్రూ నెక్లెస్'లు మార్కెట్‌లో నయా ట్రెండ్.నగల అందానికి ప్రతిసారీ పుత్తడే అవసరం లేదు.. ఇత్తడి అయినా సరిపోతుంది. నాజూకు నగిషీలే కావాలని లేదు.. నయా లుక్ ఉంటే చాలు. కొత్త రకాలను సృష్టించనక్కర్లేదు ఉన్నవాటితోనే ప్రయోగాలు చేస్తే సరిపోతుంది. జనం మెచ్చుతారు. తమ కలెక్షన్‌లో వాటికీ చోటిస్తారు. సరికొత్తగా రూపు దిద్దుకుంటున్న



ఘుంఘ్రూ నెక్లెస్‌లు అచ్చం అలాంటివే. ఇత్తడి మువ్వలను పొదిగిన అందమైన దండలివి. త్రెడ్‌వర్క్, ఫ్యాబ్రిక్, క్లే నగల్లో ఘల్లున మోగే మువ్వల్ని జతచేసి ముచ్చటైన గొలుసుల్ని తయారు చేస్తున్నారు డిజైనర్లు. రంగు రంగుల బీడ్స్ నెక్లెస్‌లలోనూ వీటిని జొప్పించి ప్రత్యేకమైన లుక్ తెస్తున్నారు. అలంకారంలో

విభిన్నతను కోరుకునేవారికి ఇవి మంచి ఎంపిక. మ్యాచింగ్ జువెలరీ ఇష్టపడేవారికి ఇందులో బోలెడు ఆప్షన్స్. ధర తక్కువ, లుక్ ఎక్కువ.. ఇంకేం, మెడలో మువ్వ ఘల్లుమనడం ఎంతసేపూ!









www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com



# భలే ఛాన్సులే..

ఎన్టీఆర్ 'దేవర' చిత్రం ద్వారా జాన్వీకపూర్ తెలుగులో అరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నది. తన తల్లి, దివంగత అందాల తార శ్రీదేవి మాదిరిగానే తనకు తెలుగు ఇండస్ట్రీ అంటే ప్రత్యేకమైన అభిమానమని, దక్షిణాదిలో తన తొలి ప్రాధాన్యత తెలుగు భాషకేనని పలు సందర్భాల్లో చెప్పింది జాన్వీకపూర్.తాజాగా ఈ భామ తెలుగులో మరో బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. గ్రామీణ నేపథ్య స్పోర్ట్స్ డ్రామా కథాంశమిది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన నటీనటుల ఎంపిక జరుగుతున్నది.ఈ చిత్రంలో కథానాయికగా జాన్వీకపూర్‌ను ఖరారు చేశారు. ఈ విషయాన్ని ఆమె తండ్రి బోనీ కపూర్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.





# రామ్‌నందన్‌గా రామ్‌చరణ్?

వంద సినిమాల్లో వంద పాత్రలు పోషించినా.. గుర్తుండిపోయే పాత్రలు మాత్రం అయిదారులోపే ఉంటాయి. చిన్న హీరోల విషయంలోనే కాదు, పెద్ద పెద్ద సూపర్‌స్టార్ల విషయంలోనూ ఇదే పరిస్థితి. అయితే, అరుదుగా దొరికే పాత్రల్ని అద్భుతంగా పోషించడంలోనే ఉంటుంది అసలైన ప్రతిభ. అవి సదరు నటుడ్ని చిరస్థాయిగా జనహృదయాల్లో నిలిచేలా చేస్తాయి.ప్రస్తుతం 'గేమ్ ఛేంజర్'లో రామ్‌చరణ్ చేస్తున్న పాత్ర కూడా దాదాపు అలాంటిదే. ఇందులో చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. రెండూ పొంతన లేని పాత్రలు. అందులో ఒక పాత్ర నేటి యువతరానికి ప్రతీకగా నిలిచేదైతే.. మరో పాత్ర 70, 80ల్లో పాత్ర. రెండు పాత్రల ఆహార్యాలు కూడా పూర్తి భిన్నంగా ఉంటాయి. ఇందులో రామ్‌చరణ్ పోషిస్తున్న పాత్ర పేరు 'రామ్ నందన్' అని తెలుస్తున్నది. విభిన్న కోణాల్లో భావోద్వేగపూరితంగా ఈ పాత్ర సాగుతుందని తెలుస్తున్నది. అలాగే పతాక సన్నివేశం అభిమానులకు కనులపండుగగా ఉంటుందని సమాచారం. 'ఒకేఒక్కడు' స్థాయి కథ, కథనాలతో దర్శకుడు శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం.

# విద్యార్థులకు విశ్వనాథ్ అవార్డు

జగద్విఖ్యాత దర్శకుడు స్వర్గీయ కె.విశ్వనాథ్ పేరిట, ఆయన కుటుంబం ఓ అవార్డును నెలకొల్పింది. 'కాశీనాథుని విశ్వనాథ్ అవార్డు' పేరుతో ఏర్పాటు చేసిన ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని ప్రథమంగా అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియాకు చెందిన ఇద్దరు విద్యార్థులకు విశ్వనాథ్ కుటుంబం అందజేసింది. సినిమాలోని విభిన్న శాఖల్లో అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శించే ఇద్దరు విద్యార్థులను ఈ సందర్భంగా విశ్వనాథ్ కుటుంబం సత్కరించారు. పతి ఏడాదీ ఈ అవార్డును ఇద్దరు విద్యార్థులకు అందిస్తామని, ప్రోత్సాహకంగా 25వేల రూపాయల నగదు కూడా అందిస్తామని విశ్వనాథ్ కుటుంబ సభ్యులు తెలిపారు.





# ఒక పథకం ప్రకారం..

సాయిరామ్‌శంకర్, అశీమా నర్వాల్, శృతీసోధీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ఒక పథకం ప్రకారం'. వినోద్ విజయన్ దర్శకత్వం వహించారు. మార్చిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'థ్రిల్లర్ కథాంశమిది. సాయిరామ్‌శంకర్ పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో కనిపిస్తారు. సముద్రఖని పోలీసాఫీసర్‌గా నటించారు. క్రైమ్ డ్రామాగా ఆకట్టుకుంటుంది. గోపీసుందర్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రధానాకర్షణగా నిలుస్తుంది. ఇటీవలే విడుదలైన పాటలకు మంచి స్పందన లభిస్తున్నది' అని అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: రాజీవ్ రవి, సంగీతం: రాహుల్ రాజ్, నిర్మాతలు: వినోద్ విజయన్, గార్లపాటి రమేష్.



## అందాల హద్దులు చెరిపేసిన కావ్య తాపర్

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు....





మేడ్చల్, అక్షిత బ్యూరో :

దుందిగల్ పురపాలక పరిధి చర్చ్ గాగిల్లాపూర్. 28వార్డు 214లో మంగళవారం రూ. 45 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ రూ. 8 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ జోస్ఫిన్ సుధాకర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్. శంభీపూర్ క్రిష్ణ. సందర్భంగా. మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. కాలనీలో పర్యటించి కాలనీ సభ్యులు స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, నాయకులు కరీమా, గుడిసె ఈశ్వర్, మోర హరీష్, సతీష్, మోహన్, పుల్ సింగ్, రాజు, యోగి, భారతి, శ్రీనివాస్, మంజు, మురళి మరియు స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐజెయు నేత రాంనారాయణను పరామర్శించిన తుమ్మల



ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఇటివల బైపాస్ సర్జరి చేయించుకోని కొలుకున్న టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాంనానారాయణను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మంగళవారం సాయంత్రం పరామర్శించారు. ఖమ్మం నగరంలో బురహాన్ పురంలోని రాంనారాయణ నివాసగ్రహన్నికి విచ్చేసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర రావు జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరవాధి రవీంద్ర శేషు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు సామినేని మురారీ జిల్లా నాయకులు నలజాల వెంకట్రావ్ జిల్లా కోశాధికారి నాగండ్ల శివ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్ కనకం సైదులు నగర కమిటి అధ్యక్ష కార్యదర్శులు మైసాపాపారావు చెరుకుపల్లి శ్రీనివాసరావు ప్రెస్ క్లబ్ కార్యదర్శి కురాకుల గోపి కోశాధికారి నామ పురుషోత్తం జిల్లా నాయకులు మహేందర్ వై మాధవరావు జనార్ధనచారి రమేశ్ యోగి జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేశ్ రెడ్డి శేట్టి రంగారావు గోరంట్ల వెంకన్న తదితరులు ఉన్నారు.

## భూకంపం ? ... అని భారీ శబ్దంతో భయంతో పరుగులు పెట్టిన ప్రజలు

కొడంగల్,అక్షిత ప్రతినిధి :

కోడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్ మండలంలోని అంగడి రైచూర్ ,ధర్మపురం, లక్ష్మీ పల్లి, టేకుల కోడ్,గ్రామంలో భారీ శబ్దాలు రావడంతో



భూకంపం సంభవించింది అని నిన్న రాత్రి 2.55 మళ్లీ 2.57 గంటలకు భూకంపం శబ్దాలు సంభవించినట్లు సమాచారం వెంటనే ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు పరుగులు పెట్టారు. అసలేం జరుగుతుందో అని తెలుసుకున్న కొడంగల్ ఎమ్మార్వో విజయ్ కుమార్ వివిధ గ్రామంలో పర్యటించి అంగడి రాయచూర్, ధర్మపురం, టేకుల కోడ్, లక్ష్మం పల్లి, సంగాయిపల్లి, గ్రామంలో పర్యటించి ఆయన ప్రజలందరూ ఎవరు భయపడవద్దు అని బ్లాస్టింగ్ కారణ వల్ల భారీ శబ్దాలు వస్తుంటాయి అని మనోధైర్యం ఇచ్చాడు. గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగలేదని పేర్కొన్నాడు.

# యువతకు ఉపాధి కల్పించే దేవాలయం

### మలి విడత ప్రజాభిప్రాయ సేకరణలో వైటీపిఎస్ కు ప్రజల సమ్మతి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి కేంద్ర పర్యావరణ శాఖ ఆదేశాలతో మంగళవారం జరిగిన రెండవ విడత ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా ముగిసింది. ప్రజాభిప్రాయ సేకరణపై రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొనగా అధికారులు గాబరా పడి భారీ పోలీస్ బలగాలను మోహరించారు... కానీ ప్రజల నుండి ఎలాంటి వ్యతిరేకత లేకుండా నిర్మాణానికి ముక్తకంఠంతో అంగీకారం తెలపడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సుమారు 36 వేల కోట్ల రూపాయలతో నిర్మాణం జరుపుకుంటున్న యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ ఇప్పటికే దాదాపు 70 శాతం పనులు పూర్తయ్యాయి. ఈ క్రమంలో విశాఖ, ముంబైకి చెందిన స్వచ్ఛంద సంస్థలు పర్యావరణ శాఖకు ఫిర్యాదు చేయటం, వారు గతంలో ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తూ తిరిగి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలంటూ తెలంగాణ జెన్కో అధికారులను ఆదేశించడంతో మంగళవారం జెన్కో సిఎండి రిజ్వి, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ పవర్ ప్లాంట్ సమీపంలో చేపట్టారు. ప్లాంటు ఉత్పత్తి సామర్థ్యాలు, వినియోగించే బొగ్గు, నీటి వనరులు, కాలుష్యం నివారణ కోసం చేపట్టిన కార్యక్రమాల గురించి జెన్కో డైరెక్టర్ అజయ్ ముందుగా తెలిపారు.

### ప్లాంట్ ఉపాధి కల్పించే దేవాలయం..ఎమ్మెల్యే బిఎల్ఆర్

స్థానిక మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వేలాదిమందికి ఉపాధి కల్పించే యాదాద్రి పవర్ ప్లాంట్ దేవాలయం లాంటిదన్నారు. ఉద్యోగాల కల్పనలో 70 శాతం స్థానికులకే అవకాశం కల్పించాలన్నారు. పరిసర గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. పంట పొలాలు, ప్రజలు కాలుష్యం బారిన పడకుండా



అదునాతన టెక్నాలజీని ఉపయోగించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎన్. భాస్కర్ రావు మాట్లాడుతూ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు అన్ని సౌకర్యాలున్న ఈ ప్రాంతంలో నిర్మించాలంటూ తన నివేదినను మన్నించి అప్పటి సిఎం కెసిఆర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో వైటిపిఎస్ కోసమే కాకుండా, ఎన్టిపిసి కోసం కూడా 1600 ఎకరాల భూమిని అదనంగా సేకరించటం జరిగిందని, ఆపై వారు తమకు అక్కర్లేదంటూ తెలిపారని, ఆ రైతులకు పరిహారం అందలేదని, వారి భూములను వారికి తిరిగి అప్పగించాలని కోరారు. పార్టీలకతీతంగా ప్లాంటు నిర్మాణానికి అనుకూలంగా ఎప్పుడో తమ అభిప్రాయం తెలిపామని గుర్తు చేశారు.

### పర్యావరణ పరిరక్షణ... హరితం ఏది ?మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

ప్లాంట్ పనులు ప్రారంభమయి ఏళ్ళు గడిచిన మొక్కలు పెంచలేదని పర్యావరణన్ని మరిచారని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. ప్లాంట్ నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తి చేయకపోవడం వలన వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృధాగా అవుతుందన్నారు. ప్లాంటుకు పది కిలోమీటర్ల లోపు ఉన్న ప్రతి గ్రామాన్ని ప్లాంట్ రేడియేషన్, కాలుష్య ప్రభావిత గ్రామాలుగా గుర్తించాలని కోరారు. ఆయా గ్రామాలలో పర్యావరణ సమతుల్యం కోసం విరివిగా మొక్కలు పెంచాలని, గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, పర్యావరణవేత్తలు మొత్తం 48 మంది సభ ప్రాంగణంలో తమ అభిప్రాయాలను తెలపగా, మరో 22 మంది లిఖితపూర్వకంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. అందరూ ప్లాంట్ నిర్మాణానికి ముక్తకంఠంతో ఆమోదం తెలిపారు.





### భారీగా పోలీసుల మొహరింపు......

ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా సుమారు 700 పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. స్థానికంగా ఎలాంటి వ్యతిరేకత లేకపోయినా భారీగా మొహరించిన ఖాకీలను చూసి జనాలు అవాక్కయ్యారు. సభా ప్రాంగణానికి వచ్చే ప్రతి ఒక్కరిని ఆధార్ కార్డు చూపాలంటూ కోరడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ జరిగే చోటుకు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న దామరచర్ల మండల కేంద్రంలో షాపులను మూసివేయించడం పోలీసుల అత్యుత్సాహానికి నిదర్శనంగా ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు సైతం సభలో ప్రస్తావించడం గమనార్హం. ఎట్టకేలకు ప్రశాంతంగా ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణలో ఆమోద ముద్ర లభించడంతో ఇకనైనా ప్లాంట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి అవుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిసీసీ అధ్యక్షుడు కే శంకర్ నాయక్, రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, వీర్లపాలెం సర్పంచ్ చల్ల అంజిరెడ్డి పాల్గొన్నారు.

## సూర్యాపేట పాత వ్యవసాయ మార్కెట్లో జర్నలిస్టు భవన్ ఏర్పాటు చేయాలి

### అన్ని సౌకర్యాలతో కూడిన పక్క భవనాన్ని 500 గజాల స్థలంలో నిర్మించాలి

### వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలాలు,హెల్త్ కార్డులు,పోలీస్ భరోసా కార్డులు ఇవ్వాలి

### రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:

సూర్యాపేట పాత వ్యవసాయ మార్కెట్లో 500 గజాల స్థలాన్ని కేటాయించి అన్ని సౌకర్యాలతో కూడిన పక్క జర్నలిస్టు భవన్ ను విలేకరుల కోసం ఏర్పాటు చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు. ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడ ప్రెస్ క్లబ్ భవనాలు లేక జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆ ప్రాంతాలలో విలేకరుల ఆత్మగౌరవ భవనాలుగా గుర్తించి జర్నలిస్టు భవనాలు నిర్మించాలన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రెస్ క్లబ్బులు లేక జర్నలిస్టులు హొటల్లో ప్రైవేటు భవనాల మెట్ల కింద చెట్లనీడకు సేద దీరుతున్నారని తమ దయనీయమైన పరిస్థితి చూసి ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టు అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వడం లేదా ప్రత్యేక ఇండ్లు కట్టి ఇవ్వడం చేయాలని కోరారు. ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచిత సేవ చేస్తూ ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలోనే కొనసాగుతూ ఆరోగ్యపరంగా ఆర్థిక పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్టులను గుర్తించి కుటుంబ సభ్యులందరికీ ఎలాంటి ఆర్థిక భారం లేకుండా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. వృత్తిపరంగా పోలీసు వారి నుండి ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా జర్నలిస్టులకు పోలీస్ భరోసా కార్డులు ఇవ్వాలన్నారు. ఇంతే కాకుండా తాము గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్న సమస్యలు ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఏడాదికి నాలుగు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ప్రతిరోజు లీటర్ పెట్రోల్ కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. తమ సమస్యలన్నీ ప్రభుత్వం వెనువెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎల్ నాగబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ దుర్గం బాలు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువరన్ ఆచార్యులు, రాష్ట్ర గౌరవ సలహాదారులు మానుకొండ రాము, రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిలకల చిరంజీవి, ఉమ్మడి నల్లగొండ జిల్లా సలహాదారులు అనంతుల శ్రీనివాస్ గౌడ్, సూర్యాపేట పట్టణ కార్యదర్శి తప్సి అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## ఆవులను అక్రమంగా తరలిస్తున్న వాహనం స్వాధీనం

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామం వద్ద ఆవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ సతీష్ తెలిపారు. సోమవారం కోదాడ వ్యవసాయ మార్కెట్ సంతలో కొని 10 ఆవులను కోదాడ నుండి అచ్చంపేటకు తరలిస్తున్న టాటా ఏస్ వ్యాన్ ను మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి వెంకటాద్రిపాలెం గ్రామం వద్ద



మంగళవారం స్వాదీనం చేసుకున్నామని, అందులో రెండు ఆవులు, 6 ఆవు దూడలు, 2, కోడె దూడలున్నాయని వాటిని గోశాలకు పంపించామని, తరలిస్తున్న ఎం.పహిం అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా మిర్యాలగూడ పట్టణం హనుమాన్ పేట బైపాస్ వద్ద పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యామ్ వ్యాన్ ను ఆపి ఆవులు ఎక్కడివి అని అడగగా సరైన సమాధానం రాకపోవడంతో పోలీస్ వారికి సమాచారం అందించారు. వారు వాహనాన్ని, ఆవులను అదుపులోనికి తీసుకోవడం జరిగిందని, కేసు నమోదు చేసి ఆవులను గోశాలకు తరలించారని ఆయన అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు వనం మదన్మోహన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిల్లంచర్ల అభి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పెదమం భరత్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నవీన్ లు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

బుధవారం, 21 ఫిబ్రవరి 2024 పేజీలు : 8

సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను సమీక్షించిన హనుమకొండ కలెక్టర్



వార్త 8లో

# అపోహలు వద్దు.. సందేహాలకు నివృత్తి

## వైటిపిఎస్ ప్రజాభిప్రాయ సేకరణ కలెక్టర్ హరి చందన





**దామరచర్ల, అక్షిత న్యూస్ :**

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ హారిచందన దాసరి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద తెలంగాణ రాష్ట్ర పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న మెగా వాట్ల సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణాన్ని తెలంగాణ జెన్‌కో చేపట్టింది. ఈ నిర్మాణంలో భాగంగా పర్యావరణంపై అధికారులు, ప్రజల సమక్షంలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించగా, 48 మంది తమ అభిప్రాయాలను నేరుగా వెల్లడించగా,ఇదే అంశంపై 22 మంది తమ అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా అందజేశారు. 35 ధరకాస్తులు ఆన్లైన్, ఈ మెయిల్స్ ద్వారా వచ్చినట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు సందర్భంగా పర్యావరణంపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని, ...మిగతా 2లో



## శ్రీ వీరాంజనేయ శివాలయంలో చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు...

వార్త 8లో



## ఖమ్మంలో ఆటోమోటివ్ కార్ యాక్సిసిరీస్ షోరూమ్ ప్రారంభం

వార్త 8లో



## బ్రాహ్మణ సంక్షేమ భవనానికి సహకరిస్తా... బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణ ప్రాంతంలో బ్రాహ్మణుల ఎన్నో ఏండ్ల కల అయిన బ్రాహ్మణ సంక్షేమ భవనం సమస్యను త్వరలో పరిష్కరిస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు ....మిగతా 2లో

# యూనిట్ల గ్రౌండింగ్‌ను పూర్తి చేయాలి

## హేమంత్ కేశవ్ పాటిల్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

బ్యాంకుల అనుసంధానంతో అమలు చేస్తున్న అన్ని పథకాల యూనిట్ల గ్రౌండింగ్ ను మార్చి నాటికి పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామీణ బ్యాంకు ...మిగతా 2లో






## సిరిసిల్ల రాజయ్యకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

వార్త 8లో

# అపోహలు వద్దు..సందేహాలకు నివృత్తి





(మొదటి పేజీ తరువాయి)

ప్రజల నుండి విజ్ఞాపనలు స్వీకరించి ప్రభుత్వానికి నివేదికను పంపిస్తామని చెప్పారు.అనంతరం పర్యావరణ సమస్యలపై ప్రజలు లేవనెత్తిన అంశాలకు కాలుష్య నియంత్రణ మండలి అధికారి తగు వివరణలు ఇచ్చారు.యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంపై ప్రజల సందేహాలను పవర్ ప్లాంట్ అధికారులు నివృత్తి చేస్తూ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుపై ఎలాంటి అపోహలకు అవకాశం లేదని,పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల జరిగే ఉపయో గాలు, ప్రయోజనాల గురించి ప్రజలకు అవగా హన కలిగించారు. ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన వారిలో మెజారిటీ ప్రతినిధులు థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ, జెన్కో, ట్రాన్స్కో సీఎండి రిజ్వి, జెన్కో డైరెక్టర్ అజయ్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, కాలుష్య నియంత్రణ మండలి అధికారి సురేష్, ఆర్డిఓ చెన్నయ్య, ఎన్జీవో ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ చిన్నదామర చెరువును కబ్జా పై పరిశీలించిన... మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్...

### -త్వరలో మూడు శాఖలను సమన్వయ పరిచి అధికారుల నివేదిక ఆధారంగా.చర్యలు చేపట్టాలని. వెల్లడి..

**అక్షిత ప్రతినిధి:**



మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చిన్నదామర చెరువును ఆక్రమించి ఆరోనాటికల్, ఎంఎల్ఆర్ఐటి ఎం కళాశాలలో చేపట్టిన షెడ్లు, శాశ్వత భవనాలు,పార్కింగ్,ప్లే గ్రౌండ్స్ నిదర్శనం, దుండిగల్ పురపాలక పరిది ,దుండిగల్ గ్రామపరిదిలోని సర్వే నెంబర్ 405,482,486,488,492 లో గల లేక్ ఐడి 2811 గల చిన్నదామర చెరువు 123.5 ఎకరాల విస్తీర్ణం,అందులో 20 ఎకరాలకు పైగా మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలో అధికారాన్ని



అడ్డంపెట్టుకుని ఐఆర్ఈ,ఎంఎల్ఆర్ఐటిఎం కళాశాలకు ఆనుకొని ఉన్న దామరచేరువు,ఎఫ్ టి ఎల్,భఫర్ జోన్ లలో షెడ్లు,శాశ్వత భవనాలు,పార్కింగ్,ప్లే గ్రౌండ్స్ రూపంలో ఆక్రమించాడు, కళాశాలకు ఇరిగేషన్,రెవెన్యూ,మున్సిపల్ అధికారులు సైతం అప్పట్లో అడ్డుచెప్పలేదు,ఇదే అదనుగా భావించిన మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు శాశ్వత భవనాల రూపంలో చెరువును చేరబట్టాడు,2007 లో హై కోర్టులో నమోదైన కేసుల ఆధారంగా విచారణ చేపట్టిన హై కోర్ట్ బెంచ్ హెచ్ఎండీఏ పరిధిలోని 13 చెరువులు,కుంటలు కబ్జాల రూపంలో ఉనికిని కోల్పోతుండడంతో చెరువుల పరిరక్షణకు ప్రత్యేక న్యాయనిపుణుల కమిటీ ని ఏర్పాటు చేసింది అందులో భాగంగా హైకోర్టు ఆదేశాలమేరకు డిప్యూటీ సోలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రవీణ్ కుమార్,గవర్నమెంట్ ప్లీడర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గత శనివారం స్థానిక మున్సిపల్,రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులతో కలసి దుండిగల్ చిన్నదామర చెరువును సందర్శించారు..చిన్నదామర చెరువు కబ్జాలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం మంగళవారం మల్కాజిగిరి ఆర్డీఓ శ్యామ్ ప్రకాష్,ఎడి బుచ్చిరెడ్డి,దుండిగల్ తహసీల్దార్ సయ్యద్ మతిన్,ఇరిగేషన్ ఏఈఈ సారా,మున్సిపల్ కమీషనర్ కె సత్యనారాయణ,సర్వేయర్ సునీత,ఆర్ ఐ భారతి తో కలసి చెరువు శిఖం కబ్జాలను పరిశీలించారు,పార్కింగ్,శాశ్వత భవనాలు,షెడ్లు,ప్లే గ్రౌండ్స్ రూపంలో కబ్జాలను గుర్తించిన కలెక్టర్ త్వరలో మూడు శాఖల అధికారులను సమావేశపరిచి నివేదిక తయారు చేస్తామన్నారు,నివేదిక ఆధారంగా చర్యలు తప్పవని తెలిపారు.ఫీల్డ్ వెరిఫికేషన్ జరపకుండా హెచ్ఎండీఏ అధికారులు ఇస్తున్న అనుమతులను సైతం పరిశీలిస్తామన్నారు.ఎఫ్ టి ఎల్ కోఆర్డినేట్స్ ను ఫిక్స్ చేసి హెచ్ఎండీఏ అధికారులకు పంపుతామన్నారు,ఆక్రమణకు గురైన ప్రతి చెరువును పరిశీలిస్తామన్నారు....



# యూనిట్ల గ్రౌండింగ్‌ను పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి)

బ్రాంచ్‌లు ప్రతినెల ప్రభుత్వ శాఖల సహకారంతో కనీసం ఒక ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. సామాజిక భద్రత పథకాల అమలలో ఇంకా పురోగతి తీసుకురా వాలన్నారు. బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసి అన్ని ప్రభుత్వ పథకాల యూనిట్లు మార్చినాటికి గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రాధాన్యత రంగం కింద విద్యా రుణాలను ఇంకా పెంచా లని సూచించారు. ఈ సందర్భంగా 2024- 25 సంవత్సరాలకు సంబంధించి 12,835.58 కోట్ల రూపాయలతో రూపొందించిన వనరుల ఆధారిత రుణ ప్రణాళి కను విడుదల చేశారు. 2023 సంవత్సరం డిసెంబర్ త్రైమాసికానికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించినట్లు బ్యాంకర్లు తెలిపారు. ఆర్బిఐ ఎజిఎం గౌమతి ,నాబా ర్డు డిడియం వినయ్ కుమార్, డిఆర్డిఓ నాగిరెడ్డి, ఎల్డిఎం స్వామి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఆయా శాఖల అధికారు లు ,బ్యాంకు కోఆర్డినేటర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# బ్రాహ్మణ సంక్షేమ భవనానికి సహకరిస్తా...

## బత్తుల లక్ష్మారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని శివాలయంలో జరిగిన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండాలని కోరారు. వారికి సమావేశాలు నిర్వహించుకోవడానికి సొంత భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఈ సమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించి వారికి ఒక భవనం ఏర్పాటుకు సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు మిర్యాల గూడ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ మాట్లాడుతూ బ్రాహ్మణులకు అపరకర్మలు చేసుకోవడానికి అనువైన స్థలాన్ని పరిశీలించి త్వరలో కేటాయిస్తామని తన వంతు సహకారం ఇస్తానని చెప్పారు. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్, ప్రముఖ పారిశ్రామిక వేత్త బండారు కుశలయ్య మాట్లాడుతూ బ్రాహ్మణులకు దేవాలయం తరఫున సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మురళీ శర్మ, ఆదిత్య శర్మలు మాట్లాడుతూ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తాము ముందు ఉండి సహకారాలు అందిస్తామని చెప్పారు. మిర్యాలగూడ డిఎస్ పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ బ్రాహ్మణులకు అన్ని విధాల సహకరిస్తానని చెప్పారు మిర్యాలగూడ బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బోయినపల్లి వెంకటరమణారావు, కురుమేటి రాధాకృష్ణలు మాట్లాడుతూ మిర్యాలగూడలో బ్రాహ్మణ సంఘ సభ్యుల నిత్యం అందుబాటులో ఉంటామని వారి సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లయితే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ నాయకులు కొప్పుల వెంకటేశ్వరరావు పులి కృష్ణమూర్తి , వెంకటరామయ్య శర్మ, పుల్లభట్ల లక్ష్మీ నర్సయ్య శర్మ, పైడిమర్రి ప్రసాద్ శర్మ, ప్రజాలహరి ఎడిటర్ చిట్యాల శ్రీనివాస్ శర్మ, అసోసియేట్ ఎడిటర్ వెంకటరమణ శర్మ, శివాలయం కార్యదర్శి మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు







**కొడంగల్, అక్షిత ప్రతినిధి:**

కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి పట్టణ కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బుధవారం (నేడు)పర్యటించనున్న నేపథ్యంలో మంగళవారం నారాయణపేట, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు కోయ శ్రీ హర్ష, నారాయణరెడ్డిలు నారాయణ పేట ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బుధవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు గావించనున్నారు. అదేవిధంగా మహిళా సమాఖ్య సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించిన అనంతరం జిల్లా మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి సంభాషించనున్నారు. ముఖ్యమంత్రి హెలిప్యాడ్ నుండి నేరుగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమం సందర్భంగా కొస్గి పట్టణంలోని ఫుట్ బాల్ గ్రౌండ్ లో శిలా ఫలకాలు, స్టాళ్ల ను ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై కలెక్టర్లు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడే వేదిక, మహిళా సంఘాల సభ్యులు సమావేశం ఏర్పాట్ల ను పగడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట, వికారాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు , మయాం క్ మిత్తల్ , అశోక్ కుమార్, రాహుల్ శర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మోసంతో గెలిచిన గెలుపు గెలుపేనా..!

**రాజీనామా చేసి మళ్ళీ గెలవాలి....!!**

**బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల బాల్రెడ్డి...,జిల్లెల దయాకర్ రెడ్డి.....!!!**





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మోసంతో గెలిచిన గెలుపు గెలుపేనా అని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల బాల్రెడ్డి,జిల్లెల దయాకర్ రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని బోగస్ ఓట్లను సృష్టించి, కాంగ్రెస్ పార్టీకి అనుగుణంగా ఉన్న వారి ఓట్లు తొలగించి అక్రమ దారిలో గెలిచిన పల్లాది గెలుపేనా అని అన్నారు. ప్రజాక్షేత్రంలో ఇప్పుడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ గెలిచి చూపించాలని అన్నారు. అప్పుడు తన ఓటు బ్యాంకింగ్ ఎంత ఉందో తెలుస్తుందని అన్నారు. జనగామ నియోజకవర్గం అభివృద్ధి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తోనే సాధ్యమని, 10 కోట్ల ఫాండ్ తో పలు అభివృద్ధి పనులు డిసిసి అధ్యక్షులు చేయనున్నారని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొమ్మూరి చేసిన అభివృద్ధి తప్ప బిఆర్ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు చేసింది ఏం లేదని అందుకే బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు వీఆర్ఎస్ ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎలక్షన్ల ముందు చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా నాలుగు పథకాలు అమలు చేసి, మాట నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.

# అడుగంటిన భూగర్భ జలాలు.. ఎండిపోతున్న వరి పంటలు

## గ్రామపంచాయతీ ట్యాంకర్‌తో వరి పంటకు నీరందిస్తున్న రైతులు

## ఎడమ కాలువకు పదిరోజులు నీటిని విడుదల చేయాలి



**వేములపల్లి, అక్షితప్రతినిధి :**

భూగర్భ జలాలు తగ్గిపోవడంతో మొన్నటి వరకు పుష్కలంగా నీరుపోసిన వ్యవసాయ బోర్లు ఒక్కసారిగా తగ్గిపొవడంతో వరి సాగు చేసిన రైతులు ఆరుగాలం శ్రమించి సాగుచేసిన పంటను కాపాడుకునేందుకు కష్టాలుపడుతూ భగీరథప్రయ త్నం చేస్తున్నారు.ఒకపక్క విద్యుత్ కోతలు, మరోపక్క భూగర్భజలాలు అడుగటండంతో తీరా చేతికొచ్చిన పంటచేతికి వస్తుందో లేదోనని రైతులు ఆవేదన చెందుతున్నారు. వేములపల్లిమండలం లక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన రైతు తాను సాగుచేసిన వరి పంట కోతదశకు చేరుకున్న తరుణంలో పంటకి అవసరమైన నీరులేక పోవడంతో చూస్తూ ఊరుకోలేక గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్ సహాయంతో వరి పంటకు నీరందిస్తూ పంటను కాపాడే ప్రయత్నం చేస్తున్నాడు.ప్రభుత్వ పెద్దలు అధికారులు తక్షణమే స్పందించి నాగార్జున సాగర్ ఎడమ కాలువకు పది రోజులపాటు నీటిని విడుదల చేసి చేతికందెందుకు వచ్చిన పంటలను కాపాడాలని పలువురు రైతులు కోరుకుంటున్నారు.



# విస్తరిస్తున్న "భాగం" ఫౌండేషన్ సేవలు

## -మధిర నియోజకవర్గంలోని ఆదరణ ఫౌండేషన్ కి నిత్యవసరాలు వితరణ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

భాగం సేవా ఫౌండేషన్ తమ సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తుంది. ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్ ఆర్ ఐ భాగం రాకేష్ తమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తూ సేవా నిరతిని చాటుకుంటున్నారు.బోనకల్ మండలంలోని గోవిందాపురం (ఏ) గ్రామానికి చెందిన యువకులు భాగం రాకేష్ భాగం సేవా ఫౌండేషన్ ద్వారా పలు సేవలు చేస్తున్నారు.దీనిలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన మధిర లో సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో గల ఆదరణ ఫౌండేషన్ వారి అవసరాలను గమనించి బియ్యం నిత్యవసర సరుకులను వితరణగా ఇచ్చారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ మాట్లాడుతూ నేటి యువత సేవా దృక్పథాన్ని అలవరచు కోవాలని తద్వారా పలువురికి ఆదర్శంగా మారతారని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అనంతరం ఆదరణ ఫౌండేషన్ నిర్వాహకురాలు నిస్సి మాట్లాడుతూ భాగం ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వారు కొనసాగిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కావూరి వెంకటరావు భాగం పాపారావు గుండపనేని రాజేంద్ర బాబు ఎస్ కే రంజాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.



BHAGAM FOUNDATION



భాగం రాకేష్

# స్వచ్ఛంద రక్త దాతలు బూమి పై దేవుళ్ల తో సమానం,..డా,రాంప్రసాద్ ఎంజీఎం ఆర్,ఎం,ఓ







**వరంగల్, అక్షిత బ్యూరో:**

రక్తదానం చేయడం వల్ల పలువురి ప్రాణాలు రక్షించవచ్చునని ప్రాణాపాయంలో ఉన్నవారికి శస్త్ర చికిత్సలైనా ప్రమాదాలలో గాయపడిన వారికైనా తీవ్ర ప్రాణాపాయంలో ఉన్నవారికైనా వెంటనే అత్యవసరంగా రక్తం ఎంతగానో ఉపయోగపడు తుందని అటువంటి రక్తం ఫార్మసీ కంపెనీలలో తయారు కాదని కార్పొరేట్ సంస్థలలో కూడా తయారు చేయలేని వస్తువు అని వెలగట్టలేని గొప్ప మానవ శరీరం నుండి మాత్రమే తీయగలిగే ఇతరులకు ప్రాణాపాయం నుంచి రక్షించగలిగే ఏకైక ఆయుధం రక్తమేనని అటువంటి రక్తం 18 సంవత్సరాలు పైబడి ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చునని పలువురికి ప్రాధాన ప్రాణదానం చేయవచ్చునని తమ 21వ వివాహ మహొూత్సవం సందర్భంగా డాక్టర్ పాలడుగుల సురేందర్ నిర్మల వరంగల్ ఎంజీఎం రక్తదాన కేంద్రంలో 89 వ సారి రక్తదానం చేసినట్లు స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి పాలడుగుల నిర్మల కూడా రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంజీఎం రక్తనిధి కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆశాదేవి ఆర్ఎంవో 2 డాక్టర్ పి,రాంప్రసాద్, మాట్లాడుతూ రక్త దానం చేయడం అంటే దేవుడు ప్రత్యక్షమై మరల ప్రాణాలు నిలిచేందుకు వరం ఇచ్చినట్టు అని ప్రాణాపాయం లో ఉన్న వారికి రక్తమే ప్రధాన ఆయుధమని అన్నారు. హెచ్ ఐ,వి మెడికల్ కౌన్సిలర్ డా, కంకల మల్లేశం, సేవా వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్ ప్రధాన కార్యదర్శి ఐత ఉషా భాస్కర్ స్వర్ణ భారతి సొసైటీ సభ్యులు పాలడుగుల నికిత సాత్విక్ భరద్వాజ్ ఎంజీఎం రక్త అనేది కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు ఏటెల్లి సునీత శ్రీనివాస్ దంపతులకు వివాహ శుభాకాంక్షలు అందజేసిన నాయకులు.



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట సీనియర్ జర్నలిస్ట్ ఏటెల్లి సునీత శ్రీనివాస్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం స్థానిక మండల నాయకులు వారి నివాసంలో దంపతులను శాలువాలతో సత్కరించి స్వీట్లు తినిపించి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీర్జా అస్లాం బైగ్, మీర్జా ఇనాయతుల్లా బేగ్, మీర్జా షఫీ బెగ్, ఎండి అస్లాం, బాలకృష్ణ పాల్గొన్నారు.

# అమ్మవారి పేట జాతరకు మాజీ ఎమ్మెల్యే నరేందర్ కు ఆహ్వానం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

అమ్మవారి పేట శ్రీ సమ్మక్క -సారలమ్మ జాతర సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని కలిసి జాతరకు రావలిసిందిగా జాతర కమిటీ సభ్యులు నరేందర్ ని ఆహ్వానించారు.

# మంత్రి తుమ్మలను మర్యాధ పూర్వకంగా కలిసిన సోసైటీ చైర్మన్ -వివి పాలెం సోసైటీ నూతన రావూరి సైదాబాబు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయ పాలెం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా రావూరి సైదాబాబు వైస్ చైర్మన్ గా రావెళ్ళ శ్రీనివాసరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సంధర్భంగా చైర్మన్ రావూరి సైదాబాబు రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రజలు నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని రైతులలో మమేకం అవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చావా నారాయణరావు మిక్కిలినేని నరేందర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పోట్ల వీరేందర్ నల్లమల ఆనంద్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టు నర్సిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల,ఫిబ్రవరి 20 అక్షిత ప్రతినిధి:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్ట్ నర్సిరెడ్డిని మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించారు. చేర్యాల పట్టణ కేంద్రంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన అనంతరం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు అనుముల నర్సిరెడ్డిని తన నివాసంలో మండల కార్యకర్తల, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యేతో చేర్యాల ఎంపీపీ పుల్లంపల్లి కరుణాకర్, నాయకులు ముత్యాల బాల నరసయ్య, అంకుగారి శ్రీధర్ రెడ్డి, పి వెంకటరెడ్డి, అనంతుల మల్లేశం, కౌన్సిలర్ మంగోల్ చంటి, శివ గారి అంజయ్య, రాంపూర్ మాజీ సర్పంచ్ తివారి దినేష్, గజరాజు చందు, అరిగే కనకయ్య, మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# గొర్ల దొంగలను పట్టుకున్న దుండిగల్ పోలీసులకు ...

## -అందుకు సహకరించిన విలేకర్లకు బాధిత గొర్ల కాపర్ల సన్మానం..

మేడ్చల్, అక్షిత బ్యూరో : కంటికి పాపల కాపాడు కుంటున్న గొర్లను ఇటీవల దొంగలు ఎత్తుకెళ్లారు దీంతో ఆవేదన వెక్తం చేసిన దుండిగల్ పురపాలక పరిది బౌరంపేట్.విలేజ్ గొర్ల కాపారులు విషయాన్ని స్థానిక విలేకర్ల దృష్టికి తీసుకువచ్చారు. వారి సహాయం తో దుండిగల్ పోలీసులకు పిర్యాదు చేయగ కేసు నమోదు చేసుకున్న దుండిగల్ పోలీసులు ముమ్మర దర్యాప్తు జరిపి గొర్ల మందను చోరీ చేసి అమ్ముకున్న 4 నలుగురు గొర్ల దొంగలను పట్టుకుని జైలు కు పంపారు. దొంగల మూటా వద్ద నుండి చోరీ సొత్తు నాలుగు లక్షల 50వేల సొత్తును స్వాధీనం చేసుకుని కోర్ట్ కు తరలించారు.దీంతో హర్షం వ్యక్తం చేసిన బాధిత గొర్ల కాపారులు తమ వంతు కృతజ్ఞతలు చాటారు. దుండిగల్ ఇన్స్పెక్టర్ శంకరయ్యా తో పాటుఎస్సై ఈశ్వర్,గొర్ల కేసు లో సహకారం అందించిన విలేకర్లు మనతెలంగాణ. ఇన్చార్జి రాజుయాదవ్ ,దిశ మద్దయ్యా, వి6 సంతోష్ రెడ్డి,ఈటీవీ సంతోష్ యాదవ్ లకు సన్మానం చేసి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు...



# జాతరకు అన్నీ ఏర్పాట్లు పూర్తి

## సమ్మక్క సారలమ్మ జాతరకు ముస్తాబు

**ములుగు, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను గిరిజన సాంప్రదాయాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లలో పూర్తి చేసింది. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు జరగద్దనే సంకల్పం తో రాష్ట్ర ముఖ్య మంత్రి 105 కోట్ల నిధులను మంజూరు చేశారు. తెలంగాణలో మహా కుంభమేళగ ప్రసిద్ధి గాంచిన అతి పెద్ద గిరిజన జాతర రెండేళ్లకొకసారి మాఘ మాసంలో నాలుగు రోజుల పాటు జరుగుతుంది. ఈ జాతరకు రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు తండోపతండాలాగు తరలి వస్తారు. ప్రతి ఏడాది భక్తుల తాకిడి పెరుగుతూనే వుంది. ఇప్పటికే 58 లక్షలకు పైగా భక్తులు తల్లులను దర్శించుకున్నారు. ఈ ఏడాది సుమారు రెండు కోటి లక్షల మంది తల్లులను దర్శించుకొనున్నట్లు ప్రాథమిక అంచనా వేశారు. భక్తుల తాకిడికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్నీ ఏర్పాట్లు చేసింది. మేడారంలో తాత్కాలిక ఏర్పాట్లతో పాటు ఈ ఏడాది శాశ్వత ఏర్పాట్ల పైనే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే భక్తులకు వివిధ శాఖల ద్వారా నివాసానికి ఉన్న షెడ్లుతో పాటు అదనంగా షెడ్ల నిర్మాణం చేశారు. వరంగల్ నుండి మేడారం మార్గంలో మూడు షెడ్లు ఒక్కోటి 1.65 కోట్లతో నిర్మాణం చేపట్టారు. మేడారంలో తల్లులు గద్దెలకు చేరడానికి ముందు రోజు నుండి తిరిగి వనం లోకి వెళ్లేవరకు భక్తులు నాలుగు రోజుల పాటు గుడారాలు వేసుకొని అమ్మవార్ల సన్నిధిలో ఉండడం ఎప్పటి నుండో వస్తున్న ఆనవాయితీ. ఈ మేరకు గుడారాలతో భక్తులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం, జిల్లా యంత్రంగం ముందుచూపుతో మేడారం లో భక్తులు ఉండేందుకు నివాసానికి ఏర్పాట్లు చేశారు. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయలను గౌరవిస్తూ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టి మహజతరకు సిద్ధంగా ఉంది. జాతర నిర్వహణకు. త్రాగు నీరు, మరుగుదొడ్లు, అదనపు స్నాన ఘట్టాలు, బ్యాటరీ ట్యాప్స్, అంతర్గత రోడ్లు, వైద్యం, వసతి, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, రహదారుల అభివృద్ధి , క్యూలైన్ ఏర్పాటు తదితర అనేక ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో అనేక మార్లు పర్యటించి గత జాతర అనుభవాలను పరిగణనలోకి తీసుకొని లోపాలను సరిదిద్దుకుంటు ఏర్పాట్లను విస్తృత పరిచారు. భక్తులకు సజావు దర్శనమే లక్ష్యంగా జిల్లా, రాష్ట్ర యత్రంగాలు ప్రత్యేక దృష్టి సారించి పక్కా ప్రణాళికతో జాతరకు ముందే అన్ని పనులు పూర్తి చేసి సిద్ధం చేశారు. జాతరకు ముందు ఏర్పాట్లను పంచయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక శ్రద్ద తో పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేస్తూ పనులు పూర్తి చేశారు. ఉన్నతాధికారులు పలుమార్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షించారు. రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, బీసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా మేడారం పర్యటించి పనులను పరిశీలించడం ద్వారా ప్రభుత్వం జాతరకు ఇచ్చిన ప్రాముఖ్యత స్పష్టం అవుతోంది. మొత్తంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా జాతరను విజయవంతం చేసేందుకు అన్నీ శాఖలు సమన్వయం త్%శీ% పనులు పుర్తి చేశారు. రవాణా వ్యవస్థను నియంత్రించేందుకు యంత్రాంగం వాహనాల పార్కింగ్ స్థలాలను గద్దెల కు దూరంగా ఏర్పాటు చేయడం, రోడ్ల వెడల్పు, నూతన రోడ్లు, మరమ్మత్తులు చేసి ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు చర్యలు తీసుకున్నారు.





### జాతరలో నిరంతర నిఘా:

జాతర మొత్తం లో 300 ఎల్ ఈ డీ స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. జాతర నిర్వహణను పర్యవేక్షించేందుకై 300 సి సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి సెంట్రల్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అందించేందుకు ఆలయ పరిసర ప్రాంతాలను 10 జోన్లు, 38 సెక్టార్లు, 60 సబ్ సెక్టర్లుగా విభజించి సెక్టార్ల వారీగా అధికారులు సిబ్బందిని నియమించారు. సెక్టోరల్ అధికారులకు ఇచ్చిన వాకిటాకీ ద్వారా వివరాలు తెలుసుకుంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూన్నారు. దాదాపు 16 వేల మంది ఉద్యోగులు మేడారం విధులు నిర్వహిస్తున్నారు.

### రవాణా శాఖ :

భక్తుల రవాణాకు ఆర్టీసీ ద్వారా 6000 బస్సులను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం రవాణా సౌకర్యాలు కల్పించేందుకు 2 కోట్ల 25 లక్షల నిధులు మంజూరి చెసింది. తాత్కాలిక బస్ స్టాండ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాల, టికెట్ బుకింగ్ కౌంటర్లు, లైటింగ్, రైలింగ్, త్రాగు నీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు చేసి రవాణాకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.

### ఆర్ డబ్ల్యుఎస్ :

ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ ద్వారా 13 కోట్ల 50 లక్షలతో పనులు చేపట్టారు. 17 ఇన్ ఫిల్టరేషన్ వెల్స్ , 495 ప్రాంతాలలో 5000 ట్యాప్స్ ఎర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయం కలగకుండా 40 జనరేటర్లు ఎర్పాటు చేశారు. అదే విదంగా 8400 తాత్కాలిక మరుగుదొడ్లు 500 ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. అలాగే 7 ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేసి త్రాగునీరు అందిస్తున్నారు. మరుగుదొడ్ల ఎప్పటికప్పుడు శుభ్రం చేసేందుకు 300 మంది సిబ్బందిని నియమించారు.

### పంచాయతీరాజ్

జాతరకు లక్షల సంఖ్యలో బక్తులు వస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం ఇక్కడ పెద్ద సవాలు. పారిశుధ్యం పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పారిశుధ్య నిర్వహణకు 4 వేల కార్మికులను ఎర్పాటు చెసింది.పారిశుధ్య నిర్వహణకు మేడారంకు ఆవల డంపింగ్ యార్డులు అదే విదంగా మేడారం పరిసర ప్రాంతాల్లో 300 మిని డంపింగ్ యార్డులు ఏర్పాటు చేశారు. పారిశుధ్య కార్మికులతో గద్దెల వద్ద, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విదంగా చర్యలు తీసుకుంటున్నారు.

### విద్యుత్ శాఖ:

మేడారం జాతరలో నిరంతరం విద్యుత్ సరఫరాకు 3 కోట్లు 97 లక్షలు రూపాయలతో పనులు చేపట్టారు. నూతనంగా 210 ట్రాన్స్ఫార్మర్ల విద్యుత్ శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ అందిస్తుంది.

### వైద్య శాఖ :

భక్తుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య ఆరోగ్య శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. మేడారం కల్యాణ మండపంలో కోటి రూపాయలతో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి 25 మంది వైద్యులు అలాగే 120 మంది వైద్యాధకారులు, 857 పారా మెడికల్ సిబ్బందిని నియమించారు. అదే విధంగామేడారం పరిసర గ్రామాల్లోను 75 వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచారు. అంతే కాకుండా క్యూ లైన్ల వద్ద మినీ క్యాంపులు ఏర్పాటు చేశారు. తాడ్వాయి లో 10 పడకలు, పస్రలో 5 పడకల ఆసుపత్రుల తోపాటు 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేశారు. ఈ జాతరలో ప్రత్యేకంగా 30 మొబైల్ అంబులెన్స్ లను ఎర్పాటు చేశారు.

### పోలీస్ శాఖ :

మేడారంలో శాంతి బద్రతల పరిరక్షణకు, జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 12 వేల పోలీస్ సిబ్బందితో 300 సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో జాతర పరిసర ప్రాంతాల్లో 33 పార్కింగ్ స్థలాలను ఎర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# కానిస్టేబుళ్లకు ఐడి కిట్లు అందించిన సిపి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

పోలీస్ శాఖలో క్రమశిక్షణ శారీరక దృఢత్వాన్ని కలిగి వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. తెలంగాణ పోలీస్ నియామక మండలి ద్వారా ఎంపికైన వారిలో తొమ్మిది నెలల శిక్షణ కోసం పోలీస్ శిక్షణ కేంద్రాలకు వెళ్ళుతున్న 158 మంది సివిల్/ఏఆర్ స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళకు పోలీస్ ఐడెంటిఫికేషన్ కార్డు కిట్ అ?ర్టికల్స్ ను పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందించే రీతిలో ఇచ్చే తొమ్మిది నెలల పోలీస్ శిక్షణ కాలాన్ని చక్కని ఆవకాశంగా భావించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. శిక్షణ ప్రారంభంలో కుటుంబ సభ్యులతో గడిపిన క్షణాలు గుర్తు చేసుకొని భావోద్వేగాలకు గురికాకుండా మానసిక బలం కలిగి వుండాలని సూచించారు. ఏదైనా సమస్య వుంటే తోటి వారితో పంచుకోవడం ద్వారా మానసిక ప్రశాంత కలిగి వుంటుందని అన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి సమస్య వచ్చిన సమర్థవంతంగా ఎదుర్కోనేలా తొమ్మిది నెలలలో శిక్షణ పొందలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో ఎంపికైన అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేసిన నేపథ్యంలో ఖమ్మం



పోలీస్ కమిషనరేట్ నుండి శిక్షణకు వెళ్తున్న158 మందిలో 54 మంది సివిల్ ట్రైనీ కానిస్టేబుళ్ళు 55 మంది ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుళ్ళు వున్నారన్నారు. అలాగే 33 మంది మహిళ సివిల్ కానిస్టేబుళ్ళు16 మంది మహిళా ఆర్మ్డ్ రిజర్వ్ ట్రైనీ కానిస్టేబుళ్ళు వున్నారన్నారు. వీరందరికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీతో పాటు పిటిసి వరంగల్ సిటిసీ సైబరాబాద్ 8వ బెటాలియన్ల్లో తొమ్మిది నెలల శిక్షణ ఇవ్వనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ గణేష్ ఎవో అక్తరూనీసాబేగం లు కామరాజు శ్రీశైలం అప్పలనాయుడు సిఐ అంజలి సిఐ స్వామి సిఐ వెంకన్న సెక్షన్ సూపరిండెంట్ జానకి రామ్ పాల్గొన్నారు.

# ఎందరో త్యాగాల ప్రతిఫలం నేటి మన తెలంగాణ రాష్ట్రం.. వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

సిరిపురం యాదయ్య వర్ధంతిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. మంగళ వారం రోజు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొని వారి త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ మలిదశ ఉధ్యమంలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుంటున్న దృశ్యాలను టీవీలో చూసి చలించిపోయి, ఎలాగైనా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే కృతనిశ్చయంతో తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకొని జై తెలంగాణ అంటూ నినదిస్తూ పోలీసులపైకి పరుగెత్తిన ధీరుడు సిరిపురం యాదయ్య అని,తానొక అగ్నికణమై తెలంగాణ ఉద్యమ మహాయజ్ఞంలో హవిస్సుగా మారి తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో చెరిగిపోని ముద్ర వేసాడు,అలాంటి మహనీయుడి వర్ధంతిని ఘనంగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నడిమింటీ కృష్ణ, రవి గౌడ్, సురేష్ , రాంబాబు, ప్రవీణ్, పలువురు ,నాయకులు,ఉద్యమకారులు,అభిమానులు పాల్గొని ఘనమైన నివాళులు అర్పించారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ జీవితంలో ఒక భాగమే-ప్రిన్సిపాల్ జి సర్వేశ్వర్ రెడ్డి

**చేర్యాల,ఫిబ్రవరి 20 అక్షిత ప్రతినిధి:**

ప్రతి ఉద్యోగి కి పదవి విరమణ కూడా జీవితంలో ఒక భాగమేనని చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి సర్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ల్యాబ్ అటెండర్ గా పని చేసిన బీర్కూరి మనోహర్ పదవి విరమణ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ బీర్కూరి మనోహర్ ఈ కళాశాలలో గత 32 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న తరుణంలో కళాశాలలోని అధ్యాపకులు మరియు విద్యార్థులతో మంచి అనుబంధాన్ని పెంచుకొని తన వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వహించారని కొనియాడారు. తనకు కేటాయించిన విధులని కాకుండా కళాశాలలోని విద్యార్థులకు సౌకర్యం కలిగించే పనులను చేస్తూ తన మంచితనాన్ని చాటుకున్నారని అన్నారు. అలాగే ప్రజల ఆరోగ్యం కోసం యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక కార్యకర్తగా మంచి పేరు సంపాదించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, కళాశాల అధ్యాపకులు అనందాసు, వెంకటేశ్వర్లు, డి మధు, బి విద్యాసాగర్, కే శ్రీధర్, ఎల్ పరశురాములు, జి.రవి, ఏ సమ్మయ్య, పద్మలత, ఎన్ శ్యాంసుందర్, కవిత, స్వప్న, చంద్రమోహన్, అనూష, రేవతి, ఉపాధ్యాయులు శ్రీకాంత్, ఉమారాణి, బీరుకూరి శివకుమార్, మరియు కార్యాలయ సిబ్బంది స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



# బీసీలపై బిజెపి మొసలి కన్నీరు కారుస్తుంది

**- కెసిఆర్ సమగ్ర సర్వే రిపోర్టు ఎందుకు బయట పెట్టలేదు**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి పెద్దలు యాదవ్**

**నాంపల్లి, అక్షత న్యూస్:**



మండలంలోని దామెర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి పెద్దులు యాదవ్ మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమగ్ర కులగనన చేపట్టడం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కాంగ్రెస్ పార్టీ తీసుకున్న గొప్ప నిర్ణయం అని కులదరణ ద్వారా బీసీలకు రాజకీయ సామాజిక ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని ఆయన అన్నారు. మోడీకి బీసీల మీద ప్రేమ ఉంటే కుల గణనని ఎందుకు అంగీకరించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇక మోడీ, కేసీఆర్ ఇద్దరూ బీసీలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని కేసీఆర్ సమగ్ర సర్వే రిపోర్ట్ ఎందుకు బయట పెట్టలేదని కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కులగలను చేస్తామని రాహుల్ గాంధీ గతంలో హామీ ఇచ్చారు. బీసీలపై బిజెపి మొసలి కన్నీరు కారుస్తుందని బిజెపి కులగణనని ఎందుకు వ్యతిరేకిస్తుందో స్పష్టత ఇవ్వాలని ఆయనడిమాండ్ చేశారు. సమగ్ర కులం ద్వారా ఎంపీ, కార్పొరేషన్, స్థానిక సంస్థ ఎన్నికలో బీసీలకు ఎక్కువ స్థానాలు ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఇప్పటికీ 23 ఎమ్మెల్యే సీట్లను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని భవిష్యత్తులో బీసీలకు కాంగ్రెస్ హయాంలోనే మంచి అవకాశాలు వస్తాయని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే బంగారు బాటలో నడవాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంలోని అది సాధ్యమైతుందని పేదల పక్షాన నిలబడే కాంగ్రెస్ పార్టీ మరొకసారి కులగలను నిర్వహించి బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం చేకూరుతుందని ఆయన అన్నారు.

# ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

సోమవారం నాడు జరిగిన నగర కౌన్సిల్ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి నిధులపై కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు కక్కడం చూస్తే గుమ్మడికాయ దొంగ కథ గుర్తుకొస్తుంది. అభివృద్ధి అస్తవ్యస్థంగా ఉండడానికి కారణం గత పది సంవత్సరాలుగా శేరిలింగంపల్లికి తాను ఎమ్మెల్యే గా ఉండడమే అనేది ప్రజలకు కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. 10 సంవత్సరాలు ఆయనకు చేతగాని పనిని కప్పిపుచ్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేయడం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉంది. ప్రభుత్వం వచ్చిన 50 రోజుల్లోనే ప్రభుత్వ పని తీరును చూసి ప్రజల్లో ప్రజాపాలన స్పందనను చూసి ఎమ్మెల్యే గారికి గుండెల్లో గుబులు పుట్టుకొచ్చింది. డివిజన్ కి సంబంధం లేని నాయకులు అని వక్రీకరిస్తూ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులపై నమ్మకంతో శేరిలింగంపల్లి నియోజకవర్గ అనేక కాలనీ, బస్తి అసోసియేషన్ సభ్యులు తమ గోడును విన్నవించుకుంటున్నారు. మేము నిత్యం ప్రజల్లోనే ఉండే ప్రజా సేవకులం,ప్రజలు మా కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచరని, అన్నారు.

# ప్రమాదాల నివారణ కోసం ఇంధన సంస్థల మాక్ డ్రిల్

## మాక్ డ్రిల్ పరిశీలించిన ఎస్పి

## ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రముఖ ఇంధన సంస్థలకు తెలిపిన ఎస్పి రాహుల్ హెగ్డే







**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

పెట్రోలియం, గ్యాస్ పైప్ లైన్ నిర్వహణ, ప్రమాదాల నివారణ, ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులు, ప్రజలకు అవగాహన కల్పించడం లో భాగంగా ప్రముఖ ఇంధన సంస్థలు హిందూస్తాన్ పెట్రోలియం, గెయిల్ ఇండియా లిమిటెడ్, పిఐఎల్ పెట్రోలియం సంస్థల అధ్వర్యంలో సూర్యాపేట రూరల్ పరిది కేసారం గ్రామ శివారులో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే పరిశీలించారు. సంస్థ ల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రమాదాల ముందస్తు సూచికకు గాను నిత్యం పర్యవేక్షణ, పూర్తి అత్యాధునిక సెన్సార్ సిస్టం తో అలారం ఏర్పాటు ఉన్నది ఎస్పి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వ్యవసాయ పనులు, రోడ్డు పనులు, బోర్ వెల్ పనులు, పట్టి తవ్వకాల సమయంలో ఇంధన పైప్ లైన్స్ లీక్ అవడంతో వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నది, దీనిపై సంస్థలు పూర్తిగా నిఘా ఉంచాలని తెలిపినారు. ప్రజలు, రైతులు , వ్యాపారులు మొదలగు వారు పనుల కార్యకలాపాల నిమిత్తం పైప్ లైన్ వెళ్ళే మార్గంలో, వ్యవసాయ భూముల్లో తవ్వకాలు జరిపేటప్పుడు, బోర్ లు, డ్రిల్లింగ్ వేసేటప్పుడు సంస్థలకు సమాచారం అందించి ప్రమాదాల జరగకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ మాక్ డ్రిల్ నందు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి , పిఐఎల్ సంస్థ ప్రతినిధులు కిషోర్, దుర్గా ప్రసాద్, గేయిల్ సంస్థ %ణ+వీ% యోగేష్, చీఫ్ మేనేజర్ వెంగల రావు, %నూజా ణ+వీ% అంకయ్య, ఆపరేషన్స్ ఆఫీసర్ గౌతమ్ రాజ్, స్థానిక ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కావు

## విద్యార్థులు ధైర్యంగా వుండాలి... సమస్యలు వుంటె తెలియజేయాలి

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

## ఇమాంపేట హాస్టల్ ను సందర్శించిన చైర్మన్, సభ్యులు



**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కావని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం నాడు సూర్యాపేట లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలో ని ఇమాంపేట ఎస్సి గురుకుల కళాశాలకు చెందిన ఇద్దరు అమ్మాయిలు వైష్ణవి, అస్మితలు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా లో జరుగుతున్న విద్యార్ధినుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వం వారి కుటుంబాలకు అండగా నిలుస్తుందని, వారి కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కళాశాల ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారికి ధైర్యంగా వుండాలని చెప్పామని ఆయన అన్నారు. ప్రభుత్వం నిమయించిన కమిటీ విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి, వారిలో వున్న ఒత్తిడి, భయాలను తొలగించే విధంగా విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఇటువంటి సదస్సులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని అన్నారు. తమ కమిటీ నివేదికను సిఎం రేవంత్ రెడ్డి కి అందజేస్తామని ఆయన అన్నారు. గురుకుల కళాశాల లో బాత్ రూంలకు తలుపులు లెవని, ప్రహారి గోడ కూడ సరిగా లేదని విద్యార్థులు తనతో చెప్పారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు జిల్లా శంకర్ తదితరులు. పాల్గొన్నారు.

# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని కలిసిన జనగామ ఏసిపి దామోదర్ రెడ్డి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ ఎసిపి దామోదర్ రెడ్డి... ఈ సందర్భంగా జనగామ ప్రాంత సమస్యలు, శాంతి భద్రతల గురించి చర్చించారు. అనంతరం ఏసిపి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ప్రజలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా సహకరించాలని, ఏమైనా భూ తగాదాలు ఉంటే రెవెన్యూ శాఖ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. మేడారం జాతరకు వెళ్లే వాహనాలు నెమ్మదిగా వెళుతూ, ట్రాఫిక్ జామ్ అయిన దగ్గర క్యూ లైన్ పాటించాలని తెలిపారు.



# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఏలూరి శ్రీనివాసరావు

## -ఏలూరి కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా భాధ్యులు కస్తాల మోదుగు జిల్లా కమిటి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీకి జరిగిన ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులుగా ఏలూరి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ అసోసియేట్ ప్రెసిడెంట్ గా శ్యామ్ ట్రెజరర్ గా ఉపేందర్



రెడ్డి మొత్తము ఏడుగురు ని ఎన్నుకున్నారు. నూతనముగా ఎన్నికైన రాష్ట్ర కమిటీకి టీజీవో ఖమ్మం జిల్లా తరఫున జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్ వాసిరెడ్డి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ హరికిషన్ నయీం పాషా సతీష్ సుధారాణి మంజుల విజయలక్ష్మి శారద ప్రసన్న కుమార్ అశోక్ రెడ్డి గణేష్ నవీన్ బాబు బట్టు వెంకన్న గోపి వెంకయ్య సుబ్రమణ్యం వీర స్వామి కనపర్తి వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు తమ్మిశెట్టి శ్రీనివాస రావు జింక వెంకన్న. మోదుగు వెంకటేశ్వర్లు పుష్పరాజ్ రామ కృష్ణ శాస్త్రి శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు సైదులు ప్రసాద్ సత్యనా రాయణ వీరస్వామి నాగేశ్వరావు హరీష్ సంజయ్ రెడ్డి వెంకట రమణ 200 మంది గెజిటెడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ డిపార్ట్మెంట్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యుల తో గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొని ఘనంగా సన్మానించారు.

# నేడు సీఎం హెూదాలో రేవంత్ రెడ్డి కొడంగల్ రాక

**కొడంగల్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కోడంగల్ నియోజకవర్గంలోని నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వికారాబాద్ నారాయణపేట అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగా నాయక్, కలిసి ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కొడంగల్ నియోజకవర్గంలోని చేపట్టే వివిధ కార్యక్రమాలపై ప్రధానంగా కొడంగల్ లో మెడికల్,నర్సింగ్,220 పరకాల ఆసుపత్రి నిర్మాణాలు కొడంగల్ ఎత్తిపోతల కోడంగల్ కోస్గి మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు ఇంజనీరింగ్ మహిళా డిగ్రీ కళాశాల, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్, పంచాయతీ రోడ్లను శంకుస్థాపన చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో సీఎం పాల్గొంటారు.



# శ్రీ వీరాంజనేయ శివాలయంలో చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

పాపిరెడ్డి నగర్లోని శ్రీ వీరాంజనేయ శివాలయం 17 వ వార్షికోత్స వం సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి అభిషేక కార్యక్రమంలో స్వామి వార్లను దర్శించు కోన్నారు. ఆ తరువాత రుద్ర హెూమంలో శ్రీధర్ రెడ్డి దంపతులు ఇతర దంపతులతో కలిసి రుద్ర హెూమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత అన్న వితరణ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి ఇతర నాయకు లతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షులు ధర్మారావు ప్రధాన కార్యదర్శి దొడ్ల రామ్ రెడ్డి, భగవంతు రెడ్డి, నర్సింలు,రామకృష్ణారెడ్డి, కేశిరెడ్డి హనుమంత రెడ్డి, కర్ల తిరుపతిరెడ్డి, అనంత రాములు, దొడ్డ సాయి రెడ్డి,వంగురు శరత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఎడ్ల సంపత్ రెడ్డి,,తాడికల రాజిరెడ్డి, గంగన్న గారి హనుమంత్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రాము గౌడ్, వీరస్వామి,శేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, రమేష్ గుప్తా, మోహన్ రెడ్డి,నగేష్, రాజిరెడ్డి,యాదగిరి,చంద్రయ్య వీరన్న, వేణు రెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఆటోమోటివ్ కార్ యాక్ససిరీస్ షోరూమ్ ప్రారంభం- ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలో ఆటోమోటివ్ కార్ యాక్ససిరీస్ నూతన షోరూమ్ ను రాష్ట్ర రెవెన్యూ శాఖ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భం గా ఆయన మాట్లాడుతూ కార్ స్పేర్ పార్ట్స్ అండ్ యాక్ససిరీస్ రంగంలో మెట్రోపాలిటన్ నగరాలకు ఏమాత్రం తీసిపోకుండా ఖమ్మం నగరం వర్తక వాణిజ్య వ్యాపార రంగాలలో మరింత విస్తరించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం యువకులు ఈ రంగంలో తమ ప్రావీణ్యతను అనుభవాన్ని జత కలిపి వినియోగదారులకు నాణ్యమైన సేవలను మన్నికైన వస్తువులను అందించి వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే తమ వ్యాపారాలు లాభసాటిగా ఆప్యాయతతో కొనసాగుతాయని మంత్రి పొంగులేటి అన్నారు. సంస్థ యజమానులు జావీద్ ఇమ్రాన్ ఇద్దరు కలిసి సంస్థను ఏర్పాటు చేసుకుని ఆటోమోటివ్ కార్ యాక్సిసిరీస్ నూతన షోరూమ్ సేవలను మరిన్ని బ్రా%శీ%చులుగా విస్తరించే విధంగా కృషి చేయాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు. మంత్రి పొంగులేటి కి జావీద్ ఇమ్రాన్ లు శాలువాతో ఘనంగా సత్కరించారు.

# తెలంగాణ ఫైనాన్స్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్యకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్ గా మొట్టమొదటిసారి హనుమకొండ జిల్లాకు విచ్చేస్తున్న సిరిసిల్ల రాజయ్య కి స్వాగతం పలికిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. కాజీపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్ గా నియమితులై మొట్టమొదటిసారి హనుమకొండ జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా సిరిసిల్ల రాజయ్య కి కాజీపేట చౌరస్తాలో ఘన స్వాగతం పలికిన వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయినిరాజేందర్రెడ్డి,ఎర్రబెల్లి స్వర్ణ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీసయ్యద్బిరజాలి వేముల శ్రీనివాస్, పోతుల శ్రీమన్,తోట వెంకన్న, వీరగంటి రవీందర్, చీకటిబిఆనంద్ నెక్కొండ కిషన్, గోల్కొండ రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి మొహమ్మద్ అంకుష్ సుంచు అశోక్, సిరిల్ రెలెన్స్, కాజీపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్యనాయకులు, మహిళ నాయకురాలు, సైనికులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను సమీక్షించిన హనుమకొండ కలెక్టర్ సిక్త పట్నాయక్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ జాతర పనులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం పరిశీలించారు. జాతర కు వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలను, పబ్లిక్ టాయిలెట్స్ పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా వెహికల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి పోలీస్ శాఖ వారికి తగు ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశించారు. జాతరలో పూర్తి కాబడిన పనులను వివిధ శాఖలతో సమీక్షించి నారు. రెడ్ క్రాస్ హనుమకొండ వారు జాతర లో ఏర్పాటు చేసిన వైద్య శిభిరమును ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల తో కలిసి ప్రారంభ చేసినారు. వివిధ మండలము నుండి వచ్చిన అధికారులకు వారు చేయవలసిన డ్యూటీ పనులను నిర్వర్తించడం లో తగు సూచనలు చేసినారు, రాబోవు నాలుగు రోజులు చాలా జాగ్రత గా విధులు నిర్వర్తించాలని కోరినారు. భక్తులకు ఎలాంటి అసౌకార్యం కలుగ కూడదని అధికారులకు తగు అదేశములు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిషోర్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఆత్మకూరు సిఐ సంతోష్, ఈవో శేషగిరి, పంచాయతీరాజ్ డిఇ లింగారెడ్డి, ఎస్ఆర్ఎస్పి డిఈ వేణుగోపాల్, ఎలక్ట్రిసిటీ ఏఈ రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ఏపీవో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటీ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభ ఈనెల 25 న జరగనుంది. దినికి సంభందించిన పోస్టర్ ని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సంధర్బంంగా పాలేరు నియోజవర్గ తెలంగాణ ఉద్యమకారులు కొమ్ము ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కోసం ఎంతోమంది విద్యార్థులు ఉద్యమాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల కుటుంబాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పుడు ఏర్పడ్డ కొత్త ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం చాలా సంతోషకరమన్నారు. మాట ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుము ల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పాలేరు నియోజకవర్గం త్వరలో సన్మాన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

## నేడు కళ్యాణ మహెూత్సవం

## కళ్యాణ మహెూత్సవానికి విచ్చేస్తున్న వేముల వీరేశం కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభోపేతంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం గణపతి పూజ, పుణ్యావాచనం, రక్షబంధనం, అగ్ని ప్రతిష్టాపన, ద్వాజారోహణ, చతుర్వేద స్వస్తి తీర్థ ప్రసాద ఘోష్టి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఏళ్ల బుచ్చిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ 21న స్వామి వారికి రుద్రాభిషేకం, మంగళ స్నానాలు, విశేష అలంకరణ, ఎదురుకోలోత్సవం, మూల మంత్ర ము, హెూమం కార్యక్రమాల అనంతరం సాయంత్రం 5 గంటలకు శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహెూత్సవం ఇట్టి కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొననున్నారు. కళ్యాణ మహెూత్సవం అనంతరం ఏళ్ల రాజశేఖర్ రెడ్డి బోడే శ్రీనివాసరెడ్డి పల్లె మల్లికార్జునరెడ్డి పాండు యాదవ్ ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. 22న పరివార దేవతల మూల మంత్ర హెూమాలు, చండీ హెూమం, రుద్ర హెూమం, మహా పూర్ణాహుతి హారతి, తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. గ్రామం, ఇతర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

